

'అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరం' సందర్భంగా పార్లమెంటువద్ద ప్రదర్శన తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ తదితరులు

# ప్రపంచ తెలుగు మహాసభలు

>> కొండ సుబ్బారావు, లక్ష్య ప్రస్తావన డాక్టర్ జీవీ పూర్ణచంద్ చేస్తారు. అనుసరణగా అంతర్జాలంలో తెలుగు శీర్షికగా సదస్సు జరుగుతుంది. వాగ్గేయకారం వైభవంపై మోదుమూడి సుధాకర్ ప్రసంగం చేస్తారు. ముఖ్య అతిథిగా బుర్రా సాయిమాదవ్ పాల్గొంటారు. వెంటనే కుదురాట- కొత్తవెలుగు అద్భుతావధానం జరుగుతాయి. మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన తెలుగువెలుగుల సభలో జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొంటారు, గరికపాటి నరసింహారావు కీలక ప్రసంగం చేస్తారు. ఆరుగంటలకు మహాసభలకు సహకరించిన వారిని అవార్డులతో సత్కరిస్తారు, తదుపరి గజల్స్ గానం, భరతనాట్య ప్రదర్శనలు జరుగుతాయి. 24వ తేదిన ఉదయం 9గంటలకు మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర సదస్సు జరుగుతుంది. అనంతరం విదేశీ ప్రతినిధుల సదస్సు జరుగుతుంది. అనుసరణగా మహిళా ప్రతినిధుల సదస్సు, వెనువెంటనే రాష్ట్రేతర ప్రతినిధుల సదస్సు, భాషోద్యమ ప్రతినిధుల సదస్సు జరుగుతుంది. వెంటనే కెవివి సత్యనారాయణ బృందం వారిచే ఆముక్త మాల్యద నృత్యరూపకం ప్రదర్శనం జరుగుతుంది. 6.30 గంటలకు జరిగే సమాపన సభలో జస్టిస్ ఆకుల వెంకటసాయి, నటుడు సాయికుమార్, కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, చంద్రబోస్, అందెశ్రీ, తరువాత తారక రామారావు వేదికపై సాంస్కృతిక రంగ ప్రతినిధుల సదస్సులో సినీ దర్శకులు సి, ఉమామహేశ్వరరావు, చరిత్రరంగ ప్రతినిధుల సదస్సు ఈమని నాగిరెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. వైజ్ఞానిక రంగ ప్రతినిధుల సదస్సులో కొండా మోహన్ పాల్గొంటారు. అనంతరం విమర్శనారంగ ప్రతినిధుల సదస్సు జరుగుతుంది. మారుతున్న సామాజిక పరిస్థితులు- తెలుగుకవిత సదస్సు జరుగుతుంది. శనివారం సాయంత్రం పత్రికా ప్రతినిధులు సదస్సు జరుగుతుంది. ఉపాధ్యాయులు- భాషాపరిరక్షణ సదస్సు, తెలుగుబోధన సదస్సు జరుగుతాయి. రెండు రోజుల పాటు నిర్దేశిత సమయాల్లో కవి సమ్మేళనాలు జరుగుతాయి, ఈ సభలకు వచ్చే వారికి ప్రాంగణంలో ఉచిత భోజన వసతి ఉంటుంది. ప్రతినిధులు ఒక కిట్‌ను వారి వద్ద ఉన్న రశీదు ఆధారంగా అందిస్తారు.

# సర్వేయర్ ఇళ్లలో ఎసిబి సోదాలు

**నరసరావుపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** అక్రమ అస్తుల కేసులో పల్నాడు జిల్లాకు చెందిన డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ పసుపులేటి వెంకటేశ్వర రావుకు సంబంధించి ఏసిబి అధికారులు మంగళ వారం తనిఖీలు నిర్వహించారు. ఆయనపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఎసిబి అధికారులు ప్రత్యేకంగా బృందాలుగా ఏర్పడి తనిఖీలు కొనసాగించారు. వెంకటేశ్వరరావుకు చెందిన ఆస్తులతోపాటు బంధు వుల ఇళ్లల్లోనూ తనిఖీలు కొనసాగాయి. ప్రధానంగా ఆయన సమీప బంధువు రంగా సింగారయ్య నివాసంలో తనిఖీలు జరిపి పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆస్తులకు సంబంధించి డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసులో కీలక ఆధారాల కోసం వివరాలు సేకరిస్తున్నట్లు ఏసిబి అధికారుల బృందం తెలిపింది. పల్నాడు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు గురజాల డివిజనల్ సర్వేయర్‌గా కొద్ది రోజులు పని చేశారు. ఆయన స్వగ్రామంతో పాటు గుంటూరు లోని రాజేంద్రనగర్‌లోనూ ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. మొత్తం తొమ్మిది చోట్ల ఒకే సమయంలో దాడులు నిర్వహించినట్లు ఏసిబి అధికారులు తెలియజేశారు. ఈ దాడుల్లో ఒక బృందానికి ఏసిబి ఇన్‌స్పెక్టర్ సురేష్‌బాబు నేతృత్వం వహించారు.

# రాష్ట్రంలో 70 ఆక్వా హబ్‌లు

>> చిక్కుకోవాలని, ఎరువులు, పురుగుమందులు, విత్తనాల కోసం వారు అప్పులుచేసి వడ్డీలు చెల్లించే పరిస్థితులే కొనసాగాలన్నదే వారి ఉద్దేశంగా కన్పిస్తోందన్నారు, ఇటువంటి కుత్రశక్తులు విస్తుపోయే విధంగా, వాటికి అడ్డకట్టవేస్తూ రైతుభరోసా కేంద్రాలను తీసుకుని రావడం జరిగిందన్నారు. వాటి ద్వారా రైతుల ముంగిటకే సేవలు అందించడం వారికి నచ్చడం లేదన్నారు. ఈ ప్రయత్నాల నడుమ మరో అడుగు ముందుకేసి రైతు భరోసా కేంద్రాలను సబ్‌డీలర్లుగా మార్పు చేస్తున్నామని, ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు, వచ్చే రబీతరుణం (సీజన్) నుంచి ఇది అమలులోకి వస్తోందని అధికారుల చెబుతున్నారన్నారు. వారు అనుకున్న నిర్దిష్ట వ్యవధిలో ఈ విషయంలో కార్యచరణను చేపట్టాలన్నారు. వరి అధికంగా సాగవుతున్న ప్రాంతాల్లో కమ్యూనిటి హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. బోర్ల కింద వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటలను ప్రోత్సహించే దిశలో చిరుధాన్యాలు (మిల్లెట్స్) సాగును ప్రోత్సహించాలన్నారు. ఇందు కోసం అవసరమైతే రాయితీలు ఇవ్వాలన్నారు. ఇటువంటి చోట్ల ప్రాసెసింగ్ ప్లాంట్లు కుడా పెట్టాలన్నారు. తద్వారా రైతులకు అండగా నిలబడతామన్నారు. 33 చోట్ల సీడ్ కమ్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. త్వరలో 20 యూనిట్లు అందుబాటులోకి వస్తాయని అధికారులు సిఎం జగన్మోహన రెడ్డికి తెలిపారు. మిగిలిన 13 యూనిట్లు మరోమూడునెలల కాలంలో పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే ఖరీఫ్ తరుణానికి అనుకున్నట్లు మొత్తం మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు. మౌలికసదుపాయాల కల్పనలో విప్లవాత్మకచర్యలు, డ్రైస్టోరేజీ, డ్రైయింగ్ ప్లాట్‌పామ్స్, గిడ్డంగులు, రైతు భరోసా కేంద్రాలు, అనుబంధ సేద్యపు వసతులు, జగనన్న పాలవెల్లువ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఆక్వారంగం ఫిషింగ్ హార్బర్లపైన ఆయన అధికారులనుంచి ఈ సమావేశంలో ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు లభించే విధంగా కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమంపైన విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. అమూల్ అనేది ప్రైవేటు సంస్థకాదన్నారు. అది పెద్ద సహకార ఉద్యమం అన్నారు. పాలు పోసే రైతులే ఈసంస్థకు యాజమానులులన్నారు. లాభాలన్ని తిరిగి రైతులకే అందుతాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్న సందర్భంలో సహకార రంగంలో వున్న డెయిరీలను స్వప్రయోజనాలకు మళ్లించారని వివరించారు. డెయిరీలను ప్రైవేటు సంస్థలుగా మార్చుకున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో సహకార రంగాన్ని వారు వ్యవస్థీకృతంగా ధ్వంసం చేసారన్నారు. గత ప్రభుత్వం హెరిటేజ్‌కు మేలు చేయడానికి ఏ సహకార సంస్థను సరిగ్గా నడవనీయని పరిస్థితులను సృష్టించారన్నారు. రాష్ట్రంలో అమూల్ ప్రవేశించిన తరువాత పరిస్థితుల్లో అనుహ్యంగా మార్పులు వచ్చాయన్నారు. అమూల్ వ్యవసాయరంగానికి అనుబంధంగా పాడిపరిశ్రమను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. ఆరోగ్యవంతమైన పశుసంపదను మనం వృద్ధి చేసుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వాల్యాబ్స్ మీద బాగా ప్రచారం చేయాలి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి, సీడ్, ఫీడ్ విషయంలో ఎక్కడా కల్తీ లేకుండా ఉండాలి. ఆక్వారంగానికి సంబంధించి క్వాలిటీ చెకింగ్స్ ఎలా చేయించుకోవాలన్న దానిపై అందరికీ సమాచారం తెలియాలి. 35 ల్యాబ్స్‌లో ఇప్పటికే 14 ప్రారంభం కాగా, మరో 21 ల్యాబ్స్ నవంబర్‌లో ప్రారంభం ఈ ఆక్వాకల్చర్ ల్యాబ్‌లను ఆర్బీకేలకు అను సంధానం చేయాలన్నారు. రాష్ట్రంలోని మత్స్యకారులకు మహర్దశ పట్టనున్నదన్నారు. ఆక్వా హబ్‌లు, అను బంధిత రిటైల్ దుకాణాల ద్వారా 40వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధిని కల్పిస్తామన్నారు. వచ్చే ఏడాది జనవరి 26నాటిక దాదాపు 80 ఆక్వా హబ్‌లు, 14వేల రిటైల్ దుకాణాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. త్వరలో ఫ్రీ ప్రాసెసింగ్, ప్రాసెసింగ్ యూనిట్లును సిద్ధం చేస్తామన్నారు. రాష్ట్రంలో తొమ్మిది చోట్ల చేపలవేటకు చక్కటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు.

# ప్రజలకు ఒదిగి ఉండాలి

>> తనకింకా ఒదిగి పనిచేస్తానన్నారు. ఇలా చేయడం వలన ప్రజలు మనంతో బింకం లేకుండా దగ్గరవుతారన్నారు. ప్రభుత్వం తరపున ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. మైనార్టీ సంక్షేమశాఖ నిర్దేశించన నిధులతో స్మశానాల అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నారు. మైనార్టీవిభాగం ప్రత్యేకమంత్రి కార్యదర్శి ఇంతియాజ్, హోంమంత్రి తానేటివనిత, మంత్రి జోగి, మహిళా కమీషన్‌చైర్మన్ వాసిరెడ్డిపద్మ ఎఎంఎల్‌లు, ఎంఎల్‌సీలు, క్రైస్తవ మత ప్రముఖులు రాజారావు, జాన్ వేస్లీతో కలిసి ఆయన తేనీటీ విందులో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ క్రైస్తవ డినామినేషన్‌లకు చెందిన రెవరెండ్లు పాల్గొన్నారు.



మంగళవారం రాజస్థాన్‌లో కొనసాగిన రాహుల్ జోడోయాత్రలో మాజీ ఫైనాన్స్ సెక్రటరీ డా. అరవింద్ పాల్గొన్న దృశ్యం

# నిజం లేదు

>> యజమానికి తిరిగి ఇవ్వాలని కోరానని, జరిగిన వాస్తవం తెలియకుండా తనపై లేనిపోనివి కల్పించి ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. నియోజకవర్గంలో 12 మంది రైతులకు రూ.84 లక్షలు నష్టపరిహారం ఇచ్చామన్నారు. రూ.2 లక్షలు ఈ విధంగా తీసుకునే దౌర్భాగ్య పరిస్థితి తనకు ఉంటే తన పదవిని తృణప్రాయంగా వదిలివేస్తానన్నారు. ప్యాకేజీ తీసుకునే సన్యాసి నాపై ఆరోపణలు చేస్తే ఎలా ఊరుకుంటానని రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పెండెం బాబూరావు ఉన్నారు.

# వందే మెట్రో రైళ్లు

>>లున్నట్లు ఆయన వివరించారు. భారీ సంఖ్యలో ఒకేసారి గంపగుత్తగా వందే మెట్రోరైళ్ల ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం డీజిల్ లేదా విద్యుత్ ఆధారిత ఇందనంతోనే భారత్‌లో రైళ్ల నడుస్తున్నాయి. ప్రభుత్వం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇంధన కంపెనీలు కూడా స్వచ్ఛ హైడ్రోజెన్‌పై ఎక్కువ ఫోకస్‌పెడుతున్నాయని, తక్కువస్థాయి ఉద్గారాలను వెలువరించే హైడ్రోజెన్‌తో రైళ్లను స్వచ్ఛ రైళ్లుగా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. జర్మనీ మొట్టమొదటి హైడ్రోజెన్ ఇందన రైళ్లను ప్రవేవపెట్టింది. ఎలాంటి వాతావరణ కాలుష్యం లేకుండా తక్కువ శబ్దంతో ఈ రైళ్ల నడుస్తున్నాయి. కేవలం ఆవిరి, ఆవిరయ్యే నీటిని మాత్రమే విడుదలచేస్తున్నట్లు తెలిపారు.

## ప్రైవేటీకరణ

>>తెలిపారు. ఇదే సందర్భంలో తెలుగుదేశం ఎంపి కనకమేడల రవీంద్రకుమార్, బిజెపి సభ్యుడు జీవీఎల్ నరసింహారావులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ విశాఖ సమీపంలోని భోగాపురంలో నిర్మిస్తున్న గ్రీన్ పీల్డ్ ఎయిర్ పోర్టుకు 2,203 ఎకరాలు భూమి కావాల్సి వుందన్నారు.

## వారం - వర్జ్యం

**21-12-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల

త్రయోదశి ఉ.07-50; అనూరాధ తె.05-24
వర్జ్యం ఉ.10-07 ల 11-39
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# దూసుకెళ్లిన లారీ

>> ఉలవపాడు మండలం మన్నేటికోటకు చెందిన మాధవరావు(45), సింగరాయకొండకు చెందిన ఎస్‌కే కాశీం(45) లు అక్కడికక్కడే మృతిచెందారు. ఉలవపాడు మండలం చాగల్లు గ్రామానికి చెందిన సుబ్బానాయుడు, సింగరాయకొండ మండలం బింగినపల్లికి చెందిన రవీంద్రలను కావలి వైద్యశాలకు తరలిస్తుండగా మార్గంమధ్యలో సుబ్బానాయుడు మృతిచెందారు. రవీంద్రను మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. సంఘటన ప్రాంతాని్న కందుకూరు డీఎస్పీ కే.శ్రీనివాసులు కావలి సీఐ వెంకటరావు, కందుకూరు సీఐ శ్రీనివాసులు, ఎస్సైలతో కలసి పరిశీలించారు. మృతదేహాలను కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి ముగ్గురిని, ఒకరిని కావలి వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తీసుకెళ్లారు. రోడ్డుపై ఘోరరోడ్డు ప్రమాదాన్ని చూసిన ప్రజలు మనసు కలచివేసింది.

# సామాజిక వర్గాలు

>> అందరు కలిసి ముందుకు సాగాలన్నారు.

శాసనమండలి చైర్మన్ మోషేరాజు మాట్లాడుతూ దళిత వర్గాల నడుమ ఉపకులాలుండ కూడదన్నారు. అంత ఐక్యంగా ఉండాలన్నారు, దళితులందరికి భూములు అందేందుకు, స్మశాన వాటికలకు స్థలాల కేటాయింపు వంటి అనేక అంశాలపై సిఎం జగన్ దగ్గర తాము ప్రస్తావించామన్నారు. ఆయన అన్నింటికి అంగీకరించిన విషయాన్ని వెల్లడించారు. నియోజకవర్గానికి ఇందు కోసం రూ.కోటి వరకు కేటాయించారన్నారు. విద్యాపరమైన ఎదుగుదల దళిత అత్యవసరమన్నారు. శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఏస్సీల్లో ఉపకులాలు అంటూ ప్రత్యేకంగా వేర్పాటు భావన ఉండకూడదనే తాము రాజకీయాలకతీతంగా కృషి చేస్తామన్నారు. దళితులంతా విద్యా పరమైన అభివృద్ధి చెందడంలో పాటు, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదగాలన్నారు. దళితుల సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి అర్ధరాత్రి తలుపు కొట్టినా స్పందిస్తారన్నారు. వచ్చిన వారు ఏ రాజకీయ పార్టీ వారనే విషయంతో తమకు పనిలేదన్నారు. ఆత్మస్థయిర్యం, గౌరవం దళిత వర్గాలు కీలకాంశాలుగా గుర్తించాలన్నారు.. ఎంఎల్‌ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశించిన పేదరికంలేని వ్యవస్థ నిర్మాణం కోసం అందరు శ్రమించాలన్నారు. ఆయన సూచించినట్లుగా అందరు అధ్యయనం, సంఘటితత్వం అలవరు ్చకోవాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు దళిత చైతన్య వేదిక నాయకులు, సీనియర్ పాత్రికేయుడు కన్నెగంటి సజ్జనరావు, ఉపాధ్యాయ సంఘం నాయకుడు పెసరమిల్లి శేఖరరావు అధ ్యక్షతన జరిగిన ఈ సభలో లిడ్‌క్యాప్ చైర్మన్ డాక్టర్ కోనేరు సత్యప్రియ. సామాజిక ఉద్యమ నాయకులు పిలి ్ల జయరాజు, మనె ్నదాస్, దొండపాటి సుధాకర్, బిఆర్ పుష్పరాజు, నందిగామ నియోజవర్గంలోని మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచిలు ప్రసంగించారు. ఈ సమావేశంలో పలు సాంస్కృతిక ప్రదర్శించారు.

# రిజర్వేషన్లు పాటించండి

>>చేయాలని, ఈ చట్టంప్రకారం రిజర్వేషన్లు అమలుచేయాలనిసూచిస్తోందని తెలిపారు. ప్రభుత్వం తరపున నియమితులయిన కౌన్సెల్ తన వాదనలు వినిపిస్తూ అన్ని కేంద్ర విద్యాసంస్థలు, ఐఐటిలతో సహా రిజర్వేషన్లు అమలవుతున్నట్లు తెలిపారు. అయితే పాండే తన పిటిషన్‌లో ఎక్కడా అమలుకావడంలేదని స్పష్టంచేస్తూ ఆధారాలను కోర్టుకు నివేదించారు. దీనిపై న్యాయమూర్తులు వెంటన ఏస్పందించి 2019 చట్టంప్రకారం రిజర్వేషన్లు విధిగా అమలుచేయాలనికోరారు. న్యాయవాది అశ్వినీకుమార్‌దూబే పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. విద్యార్థులు, స్కాలర్లు నుంచి ఎదురవుతున్న వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక యంత్రాంగం కూడా ఏర్పాటుచేయాలని, ఇందుకోసం ఒక సాంకేతిక నిపుణులతోకూడిన కమిటీని కూడా ఏర్పాటుచేయాలని ప్రస్తుత ఫ్యాకల్టీ పనితీరుపై ఈ కమిటీ అధ్యయనంచేసి నివేదిక ఇవ్వాలని వాదించారు. పనితీరు సక్రమంగా లేని ఫ్యాకల్టీ నియామకాలను రద్దుచేయాలని, ఎందుకంటే రిజర్వేషన్ నియమాలు పాటించకపోవడంతో వెంటనే రద్దుచేయాలని కోరారు. అలాగే పారదర్శకమైన రిక్రూట్‌మెంట్ పాలసీ అమలుచేయాలనిసూచించారు. ప్రస్తుతం ఐఐటిల్లో అమలవుతున్న నియామక విధానం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలప్రకారం ఐఐటిల్లో మార్గదర్శకాలు అమలుకావడంలేదన్నారు. అర్హులు కాని వారికి బోధనా ఫ్యాకల్టీలో నియామకాలు జరుగుతున్నాయని ఇలాంటిప్రతిష్టాకర సంస్థల్లో ఉద్యోగాలు రాకపోవడంపై ఆయన అసహనం వ్యక్తంచేసారు. ఐఐటిలు, ప్రభ్తువం ఇద్దరూ కూడా రిజర్వేషన్ విధానాలను నిస్సిగ్గుగా ఉల్లంఘిస్తున్నారన్నారు. ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 17శాతం ఒబిసిలకు 27శాతం రిజర్వేషన్లు విదిగా అమలుచేయాలని సూచించారు.

# కరోనాపై కేంద్రం హై అలర్ట్

>> ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్‌భూషణ్ వెల్లడించారు. కొత్తకేసులను గుర్తించి వెంటనే వాటిని పరీక్షలు, విశ్లేషణలకు పంపించాలని భూషణ్ ఆదేశించారు. ఇన్సాకాగ్ ల్యాబ్‌లకు ప్రతినిత్యం సేకరించిన నమూనాలను పంపించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలుకూడా విధిగా ఈ ఆదేశాలు పాటించాలన్నారు. చైనాలోని అన్ని స్మశానవాటికలు కూడా ఇపుడు కరోనా మృతదేహాల రద్దీతో నిండిపోతున్నాయి. కొవిడ్‌కేసులు భారీ ఎత్తున పెరుగుతుండటమే ఇందుకు కీలకం అని తేలింది. చైనాలో ఆసుపత్రులన్నీ కరోనాకేసులతోనే నిండిపోతున్నాయి. ఫార్మసీలు మందుల్లేక కొరతతో అల్లాడుతున్నాయి. మరోపక్క చైనాలో ఉత్పత్తి అయిన వ్యాక్సిన్‌లలో నాణ్యత కొరవడిందన్న విమర్శలు కూడా ఎగిసిపడుతున్నాయి. దీనివల్ల లాక్‌డౌన్లు, క్వారంటైన్‌లు సామూహిక పరీక్షలు కూడా అనివార్యంగా చైనా చేపడుతోంది. అమెరికా రాష్ట్రాలు ఇప్పటికే కరోనా వైరస్ పెరుగుదలపై ఎక్కువ అప్రమత్తంచేసింది. ప్రపంచంలోని ఇతర దేశాలనుంచి వస్తున్న ఈవైరస్ వ్యాప్తిని అమెరికాలో కట్టుదిట్టంగా అరికట్టాలని అన్ని రాష్ట్రాలకు అడ్వయిజరీని పంపించింది.

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సలహాలు పాటించండి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**వృషభం:** చిరు వ్యాపారులకు లాభం. ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది.

**మిథునం:** ఊహించని వార్తలు వింటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ ఉంటుంది. శుభ వార్తలు వింటారు.

**సింహం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**కన్య:** కుటుంబ సౌఖ్యం. విందు-వినోదాల్లో పాల్గొంటారు. గృహ యోగం.

**తుల:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.


**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండండి. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మీనం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.85 కోట్లు
మరణాలు-66.74 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 110
మరణాలు - 1

**తెలంగాణలో**
తాజా కేసులు- 5
మృతులు -0

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:20/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 536397
2nd Prize Rs.7000/- 01527
3rd Prize Rs.3500/-
05302 07223 12565 20171 52425
62339 67495 94895 95007 98991
4th Prize Rs.200/-
0961 1974 3314 3684 4137 6224 6765
7302 8329 9014
5th Prize Rs.100/-
1666 2722 4482 4834 5331 5589 5636
5942 6472 7120
6th Prize Rs.50/-
0049 0912 2271 3517 4769 6501 9284
0183 0926 2351 3526 4788 6509 9303
0199 1039 2354 3581 4789 6906 9378
0260 1118 2402 3668 4840 6976 9428
0281 1405 2445 3672 4852 7048 9586
0290 1475 2491 3750 5020 7354 9607
0301 1505 2551 3894 5027 7500 9715
0310 1601 3125 3905 5115 7737 9823
0476 1650 3275 3970 5382 7871 9884
0754 1898 3308 4025 5457 8211 9982
0760 1968 3371 4034 5651 8445
0773 2104 3401 4061 5897 8582
0830 2106 3436 4227 6041 8726
0866 2182 3438 4280 6063 8860
0873 2256 3473 4426 6448 9234

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 813452
2nd Prize Rs.7000/- 93028
3rd Prize Rs.3500/-
01440 07541 31478 39832 50166
68293 68562 77062 82829 92247
4th Prize Rs.200/-
0592 2011 2681 2699 6308 6667 7053
7546 8275 8862
5th Prize Rs.100/-
1496 2177 3876 4187 4655 5087 7725
9594 9631 9637
6th Prize Rs.50/-
0054 2831 4419 5722 6986 8021 9182
0061 2900 4453 5830 7083 8076 9354
0376 2901 4550 5853 7095 8093 9363
0489 3064 4554 5892 7098 8170 9456
0520 3267 4625 6079 7126 8184 9462
0672 3419 4667 6217 7307 8323 9493
0704 3472 4699 6220 7313 8382 9537
0870 3497 4704 6332 7399 8473 9552
0978 3562 4771 6367 7439 8566 9615
1031 3785 4970 6440 7501 8659 9687
1992 3841 5146 6538 7630 8760
2052 3892 5172 6556 7741 8797
2444 4158 5193 6859 7790 8808
2616 4266 5621 6950 7904 8829
2668 4293 5678 6969 7917 8971

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:20/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 243341
2nd Prize Rs.7000/- 61143
3rd Prize Rs.3500/-
04805 16997 20648 48356 53701
53951 68665 74266 87463 95990
4th Prize Rs.200/-
0569 0894 2356 2688 4913 5700 6350
7756 9721 9995
5th Prize Rs.100/-
0584 0975 1404 3045 6027 6557 6627
7174 7503 7748
6th Prize Rs.50/-
0034 1997 3503 4761 6785 7718 9167
0076 2023 3699 4816 6882 7833 9203
0191 2037 3744 5113 6958 8006 9237
0269 2320 3756 5241 7059 8010 9262
0273 2336 3804 5277 7111 8151 9297
0412 2411 3825 5297 7183 8337 9311
0544 2678 3838 5525 7216 8352 9607
0565 2959 3928 5559 7285 8795 9618
0753 3214 3935 5586 7307 8938 9744
0816 3216 4116 5698 7339 8984 9866
0897 3217 4395 5718 7383 9032
1063 3235 4537 5724 7509 9064
1558 3265 4569 5757 7546 9066
1705 3334 4636 6201 7606 9088
1941 3419 4738 6499 7700 9099

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 782975
2nd Prize Rs.7000/- 03386
3rd Prize Rs.3500/-
13104 25183 30354 36907 53716
66695 74670 77887 90313 91563
4th Prize Rs.200/-
3924 4594 4797 4986 6203 7484 8294
8365 8393 8906
5th Prize Rs.100/-
2320 2357 2511 2592 2841 4554 4653
5604 7057 9086
6th Prize Rs.50/-
0070 1348 3099 5223 6289 7955 9300
0086 1462 3339 5361 6297 8165 9430
0105 1587 3843 5388 6385 8266 9468
0249 1827 3928 5402 6505 8328 9509
0374 1836 4171 5515 6512 8472 9673
0380 2131 4351 5678 6680 8546 9710
0480 2173 4370 5702 6967 8631 9727
0595 2222 4462 5853 7016 8753 9853
0803 2250 4664 5885 7300 8780 9877
0814 2458 4790 6061 7310 8791 9964
1016 2864 4911 6070 7368 8820
1081 2898 4913 6101 7413 8989
1118 2913 4917 6182 7835 9145
1230 3083 4955 6200 7911 9160
1247 3087 5125 6215 7940 9179

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:20/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 134149
2nd Prize Rs.7000/- 24100
3rd Prize Rs.3500/-
07721 09846 22058 34034 64007
65789 65810 69442 76362 77542
4th Prize Rs.200/-
0415 3180 4122 4413 5131 6312 7237
8401 8802 9767
5th Prize Rs.100/-
1103 1746 4585 4706 4850 5435 6628
7388 7674 7904
6th Prize Rs.50/-
0138 1465 2837 5239 6649 7550 8791
0173 1527 2851 5438 6661 7704 8954
0312 1647 2959 5507 6683 7756 9062
0472 1662 3091 5606 6765 7853 9261
0502 1831 3143 5693 6808 7988 9275
0534 1842 3198 6037 6820 7998 9301
0783 1970 3365 6088 6829 8131 9389
0905 1979 3655 6111 6880 8205 9449
0920 1991 3833 6185 7040 8210 9535
0976 2016 4097 6212 7159 8411 9805
1253 2052 4120 6419 7247 8445
1354 2112 4535 6421 7411 8511
1358 2254 4788 6439 7497 8525
1377 2407 5137 6582 7509 8685
1408 2454 5226 6634 7533 8747

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 326834
2nd Prize Rs.7000/- 43746
3rd Prize Rs.3500/-
01647 24617 41265 45101 51000
51205 70140 70552 94804 97524
4th Prize Rs.200/-
0685 1203 1273 4013 6288 6728 7088
7816 8436 8545
5th Prize Rs.100/-
1080 1099 1679 2131 4147 4615 4845
8195 8501 8830
6th Prize Rs.50/-
0081 1664 2972 4322 5929 7029 8997
0256 1697 2974 4521 6032 7034 9015
0363 1987 3111 4599 6058 7234 9020
0459 1992 3123 4752 6115 7343 9047
0533 2189 3176 4807 6145 7393 9050
0816 2412 3499 4909 6169 7465 9259
0850 2422 3634 5237 6294 7712 9477
0911 2510 3739 5281 6339 7963 9617
1014 2562 3841 5405 6445 8006 9824
1037 2613 3885 5453 6507 8249 9848
1264 2618 4035 5512 6610 8472
1367 2643 4060 5552 6853 8505
1378 2658 4077 5609 6946 8551
1546 2692 4215 5701 6979 8901
1656 2729 4226 5753 7015 8976

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:20/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 213710
2nd Prize Rs.7000/- 40297
3rd Prize Rs.3500/-
13659 22084 30246 30273 44870
58782 78256 93836 93984 96772
4th Prize Rs.200/-
1934 2065 2195 3540 4273 4958 7526
8474 9184 9693
5th Prize Rs.100/-
0290 1354 1750 5683 6873 7864 7930
8279 8578 8859
6th Prize Rs.50/-
0035 0804 1885 3214 4678 5825 8329
0045 0930 1906 3232 4702 5962 8334
0113 1155 1987 3446 4950 6366 8939
0118 1192 2000 3559 4980 6426 9260
0134 1237 2259 3601 5113 6522 9321
0238 1239 2378 3735 5157 6982 9826
0350 1296 2400 3775 5245 7047 9837
0432 1337 2456 3812 5316 7261 9862
0439 1390 2530 3930 5419 7367 9863
0470 1460 2666 3972 5518 7469 9969
0551 1650 2690 3976 5523 7528
0599 1717 2950 4021 5596 7660
0606 1831 3053 4352 5751 7773
0623 1844 3070 4504 5763 7959
0711 1874 3190 4592 5808 8035

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 639741
2nd Prize Rs.7000/- 68067
3rd Prize Rs.3500/-
01085 05341 07983 11587 17715
21239 33902 69149 93312 99103
4th Prize Rs.200/-
0474 0621 4236 4877 5032 5959 7061
8169 8593 8639
5th Prize Rs.100/-
1665 2465 2646 2997 6228 7817 8016
8893 9756 9997
6th Prize Rs.50/-
0007 1176 2671 5055 6083 7520 8894
0150 1195 2682 5272 6280 7651 9031
0161 1197 2780 5402 6429 7796 9094
0175 1268 3091 5487 6498 7842 9362
0183 1312 3368 5502 6545 7874 9721
0377 1618 3651 5576 6564 8102 9754
0489 1768 3699 5604 6613 8114 9845
0495 1929 3759 5697 6667 8129 9887
0500 2091 4269 5702 6711 8368 9977
0580 2157 4385 5715 6821 8391 9992
0738 2332 4409 5738 6850 8464
0865 2528 4473 5849 6903 8540
0878 2549 4485 5967 6943 8586
1069 2627 4694 5970 7100 8666
1149 2638 4773 6014 7404 8863

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:20/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 944608
2nd Prize Rs.7000/- 27119
3rd Prize Rs.3500/-
00430 06666 07724 16837 37410
37635 59438 69999 92164 96379
4th Prize Rs.200/-
0422 0633 1561 2104 2883 3455 3857
6285 7081 7876
5th Prize Rs.100/-
0873 0999 1261 3422 3894 4223 4851
6354 7365 8766
6th Prize Rs.50/-
0171 1892 3353 4615 6215 8064 9148
0215 1938 3527 4705 6295 8066 9159
0252 2062 3614 4708 6360 8189 9197
0571 2079 3942 4887 6398 8360 9387
0664 2087 3996 5106 6430 8380 9538
0676 2414 4016 5422 6535 8778 9680
0774 2650 4026 5527 6616 8822 9725
1245 2700 4120 5592 6649 8830 9733
1301 2871 4242 5603 6716 8852 9860
1365 2894 4299 5614 7359 8899 9950
1393 2941 4365 5668 7496 8954
1467 3026 4402 5679 7529 8969
1507 3042 4412 5739 7726 8978
1662 3156 4443 6041 7989 9048
1741 3192 4537 6077 8035 9128

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 647346
2nd Prize Rs.7000/- 35137
3rd Prize Rs.3500/-
02975 07448 10845 13945 35323
36698 61276 61906 66990 90319
4th Prize Rs.200/-
0984 1510 2260 4021 6207 7397 7543
7722 7778 9596
5th Prize Rs.100/-
0659 0791 1675 4668 5499 5756 6517
7985 8569 8577
6th Prize Rs.50/-
0112 1554 3336 4862 6403 8230 9420
0140 1768 3459 4920 6410 8256 9461
0143 2148 3646 5234 6571 8306 9518
0215 2164 3704 5318 6634 8474 9621
0317 2311 3841 5335 6891 8509 9677
0350 2572 3886 5378 7317 8565 9695
0426 2632 3976 5472 7447 8586 9701
0542 2646 3980 5512 7476 8605 9745
0720 2745 4018 5570 7480 8695 9819
0919 3045 4044 5804 7518 8971 9949
1095 3166 4061 5820 7610 9009
1234 3194 4064 5829 7831 9041
1281 3203 4223 5999 7951 9141
1454 3292 4364 6247 8142 9260
1489 3314 4585 6387 8162 9373

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:20/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 952738
2nd Prize Rs.7000/- 74201
3rd Prize Rs.3500/-
17328 28209 39706 41141 41727
52603 63443 74710 85834 96342
4th Prize Rs.200/-
0527 0610 4966 5224 5600 5809 6355
7028 7231 9983
5th Prize Rs.100/-
0777 0940 2338 2701 3022 3350 4547
5795 5922 9966
6th Prize Rs.50/-
0000 1494 3026 4971 6478 7597 9005
0317 1735 3340 4973 6479 7714 9209
0348 1825 3819 5073 6481 7729 9217
0422 1892 3967 5594 6520 7838 9567
0623 1927 4190 5708 6644 7868 9594
0692 1932 4197 5713 6681 8159 9654
0742 1957 4232 5903 6727 8200 9680
0755 2135 4301 5948 6736 8243 9682
0860 2162 4430 5978 6939 8354 9732
0961 2458 4482 6307 7093 8400 9949
1077 2509 4688 6311 7104 8759
1158 2547 4715 6335 7149 8814
1267 2567 4753 6371 7245 8852
1313 2665 4789 6427 7278 8914
1338 2812 4900 6451 7551 8943

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 173193
2nd Prize Rs.7000/- 49542
3rd Prize Rs.3500/-
16740 27273 38136 49206 49908
51837 62530 73762 84952 95731
4th Prize Rs.200/-
0516 2033 2645 3942 4194 4786 6047
7924 8329 8669
5th Prize Rs.100/-
0196 0234 1268 2437 5118 5264 8764
9349 9534 9966
6th Prize Rs.50/-
0175 1848 2866 4185 5959 7520 8901
0451 1966 2954 4215 5962 7595 9024
0526 2068 2973 4266 6006 7730 9268
0668 2137 3178 4315 6359 7736 9346
0717 2264 3183 4559 6377 7805 9363
0886 2313 3257 4590 6506 7963 9562
0918 2369 3361 4721 6527 8055 9657
1127 2397 3362 4919 6585 8057 9909
1380 2401 3458 5077 6641 8094 9924
1445 2405 3612 5162 6809 8274 9982
1471 2426 3782 5554 6994 8288
1613 2547 3849 5605 7186 8386
1718 2694 3852 5805 7251 8459
1737 2708 4092 5843 7347 8485
1740 2730 4095 5888 7489 8879

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM కడప fb.com/vaartha
PUBLISHED FROM KADAPA, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 321, పేజీలు : 8+4 వెల : 6.50

సిరిల్ రాంఫోసాకే మళ్లీ దక్షిణాఫ్రికా పగ్గాలు 5లో

చిరుధాన్యాల వంటకాలతో ప్రధాని మోడీ లంచ్

# రాష్ట్రంలో 70 ఆక్వా హబ్‌లు

## ● అనుబంధ రిటైల్ దుకాణాల ద్వారా 40 వేల మందికి ఉపాధి

## ● పశువులకోసం 175 అంబులెన్స్‌లు నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు: సిఎం జగన్



విజయవాడ, డిసెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:. ఆక్వారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేదిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణను చేపట్టింది. ఆక్వారంగాల్లో రాష్ట్ర ఆర్థికంగా పరిపుష్టమయ్యే రీతిలో ఈ ప్రణాళిక సిద్ధమగుతుంది. ఆక్వారంగంపై సిఎం జగన్ ఎప్పటికప్పుడు అధికారులనుంచి కీలక సమాచారాన్ని తీసుకుంటూ, పలు మార్గదర్శకాలను జారీ చేస్తున్నారు. ఈ సందర్భం లోనే వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడంతో పాటుగా, మంచి గిట్టుబాటు ధరలు అందేవిధంగా అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. తద్వారా రైతులకు అదనపు ఆదాయాలు లభించాల న్నారు. ఆక్వారంగానికి సాయం చేస్తుందన్నారు. బోర్ల కింద వరిని సాగుచేసే చోట చిరుధాన్యాలతో పాటుగా, ఇతర ప్రత్యామ్నయ పంట లను వేసేందుకు ప్రోత్సహం ఇవ్వాలన్నారు.


రాష్ట్రంలో 7 ఫిషింగ్ హార్బర్లు, 5 ఫిష్ ల్యాండ్ సెంటర్లలో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఫిషింగ్‌హార్బర్లు, 1ఫిష్‌ల్యాండ్ సెంటర్‌లో పనులు ప్రారంభమయ్యాయన్న అధికారులు మిగిలిన చోట్ల కూడా పనులు ప్రారంభించాలని సిఎం ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్-జూలై నాటికి నాలుగు హార్బర్లు ప్రారంభిస్తామన్నారు, రైతులకు పంటలకు మంచి ధర రప్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. రైతులకు ధరల విషయంలో ఎక్కడ నిరాశ జనక పరిస్థితులు ఉన్నా అధికార యంత్రాంగం కచ్చితంగా మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకునే చర్యలు దూకుడుగా ఉండాల న్నారు. మనం మంచి ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాల వ్యవస్థను అందుబాటులో తెచ్చామన్నారు. ఈ వ్యవస్థకు దేశ వాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా నాణ్యత ఉన్న ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు రైతులకు మంచి ధరలకు లభిస్తున్నాయ న్నారు. బయట మార్కెట్లో డీలరు అమ్మే ధరల కన్నా తక్కువ రేట్లకే లభిస్తున్నాయన్నారు. రేట్లలో మోసం లేదన్నారు.

క్వాలిటీలో మోసం ఉండదన్నారు. దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నప్ప టికి రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు, రైతు భరోసా కేంద్రాల్లో ఆర్డర్లుప్లేస్ చేయగానే వాటిని అందించేందుకు వీలుగా కీలక చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా వ్యవసాయ తరుణాల్లో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచు కుని ముందస్తుచర్యలు తీసుకోవాలన్నారు. దీంట్లోభాగంగానే పోటాష్‌ను కుడా తెప్పించుకున్నామన్నారు. ఆర్బీకెలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. వారికి ఈ కేంద్రాల ద్వారా ఎమ్మార్పీ ధరలకే నాణ్యమైన సీడ్, ఫీడ్, ఎరువులు రైతులకు అందుబాటులోకి రావడం వారికి ఇష్టంలేనట్లుకన్పిస్తోందన్నారు. అధిక ధరల్లో రైతులు ≫2




## విజయవాడ, తిరుపతి రాజమండ్రి ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ

**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం లోని విజయవాడ, తిరుపతి, రాజమండ్రి ఎయిర్‌పోర్టులు ప్రైవేటీకరణ కానున్నాయి. ఇందుకు సంబంధించి పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేసింది. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ కింద కేంద్ర ప్రభుత్వం 2022-25 మధ్య కాలంలో దేశంలోని 25 విమానాశ్రయాలను లీజుకు ఇవ్వా లని నిర్ణయించగా అందులో ఈ మూడు ఎయిర్ పోర్టులు చోటు చేసుకున్నాయి. విమానాశ్రయాల ప్రైవేటీకరణపై రాజ్యసభలో కేరళ సిపిఎం సభ్యుడు ఎలమారం కరీం ప్రశ్నకు బదులుగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ ఈ విషయం తెలిపారు. ఇప్పటి వరకు దేశంలోని 8 విమానాశ్రయాలను పిపిపి విధానంలో లీజుకు ఇచ్చినట్లు మంత్రి ≫2



## కరోనాపై కేంద్రం హై అలర్ట్

### పలు దేశాల్లో మళ్లీ విజృంభిస్తున్న వైరస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాల్లో కరోనా కేసులు పెరుగు తుండటంతో భారత్ ఇపుడు అన్ని రాష్ట్రాలను అప్రమత్తంచేసింది. జపాన్, అమెరికా, బ్రెజిల్, చైనాదేశాల్లో కరోనాకేసులు పెరుగుతున్నాయి. కరోనాపరంగా చైనాలో అయితే వచ్చే ఏడాది నాటికి 60శాతానికిపైగా కరోనా వ్యాప్తిచెందు తుందన్న అధికారిక గణాంకాలు ఉన్నాయి. అలాగే ప్రభుత్వం చెపుతున్న లెక్కలకంటే అనధికారికంగా చైనాలో మరింతమంది మృతి చెందారని పేర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతివారం కనీసం 35 లక్షల కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఇన్సాకాగ్ నెట్‌వర్క్‌ను పరికిస్తే కరోనా వైరస్ కేసులను ఎక్కువ ట్రాక్ చేయగలుగుతున్నట్లు తెలుస్తోంది. భారత్‌లోని సార్స్ కోవ్2 జనోమిక్స్ కన్సార్టియం లేదా ఇన్సాకాగ్ మొత్తం 50 ప్రయోగశాలల నెట్‌వర్క్‌ను కలిగిఉంది. కొవిడ్ 19 వైరస్ జన్యు మూలాలను అద్యయనంచేస్తోంది. జపాన్, అమెరికా, కొరియా, బ్రెజిల్ చైనాల్లో ఇపుడు కేసులు పెరుగుతున్నట్లు కేంద్రం గుర్తించింది. అందువల్ల వెంటనే శాంపిల్స్ సేకరించి జన్యు మూలాలను కూడా అధ్యయనం చేయాలని ఇన్సాకాగ్ నివేదించినట్లు ≫2



సెమీ క్రిస్మస్ వేడుకల్లో క్యాండిల్ లైట్ సర్వీస్‌లో సిఎం జగన్

## అధికారంలో ఉన్నవారు ప్రజలకు ఒదిగి ఉండాలి

### సెమీ క్రిస్మస్ వేడుకల్లో సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్న వారు ప్రజలకు ఒదిగి ఉండా లని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా విజయవాడ ఏప్లస్ కన్వెన్షన్‌లో ప్రత్యేక వేడుకలను నిర్వహించింది. క్రైస్తవ సంఘాలకు చెందిన బోధకులు, క్రిస్టియన్ మైనార్టీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ వేడుకల్లో భారీ క్రిస్మస్ కేకును సిఎం జగన్ కోశారు. క్యాండిల్ లైట్ ఉత్సవాలను ప్రారంభించారు. వివిధ రంగాల్లో క్రైస్తవ ప్రముఖులకు క్రిస్టియన్ మైనార్టీశాఖ ద్వారా అవార్డులను అందజేసారు. అంతకు ముందు ఆయన సభలో మాట్లాడుతూ కొంత ఉద్వేగానికి లోనవుతూ దేవుని దయ వలన, ప్రజల దీవెలనతో తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించాం న్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న మన నుంచి దేవుడు ఆశించేది ఒక్కటేనన్నారు. అధికారం వలన దర్పం పెరగ కూడదు. ప్రజలకు దగ్గరయ్యే కొద్ది ఒదిగి ఉండాలన్నారు. అధికారంలో ఉన్న వాళ్లు ప్రజలకు సేవకులు, వారి అవసరాలకు అనుగుణంగా ఇంకా, ఇంకా ఒదిగి పనిచేయాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించాలన్నారు. దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలత తాను ఈ స్థానంలో ఉన్నానన్నారు. ఇంకా గొప్ప సేవ చేసే అవకాశం తనకు ఇవ్వాలని మనసారా కోరు కుంటున్నట్లు ఆయన ఆకాంక్షించారు. దేవుని దయ, ప్రజల చల్లనిదీవెన ఉన్నంతకాలం పార దర్శకంగా ప్రభుత్వాన్ని నడిపిస్తారన్నారు. ≫2



## ఐఐటి ఫ్యాకల్టీ రిజర్వేషన్లు పాటించండి

### కేంద్రానికి 'సుప్రీం' ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** దేశంలోని అన్ని ఐఐటిల్లో బోధనావిబాగంలో రిజర్వేషన్లు పాటించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. కొత్త నియామకాలు, పదోన్నతులు, రీసెర్చి డిగ్రీ పథకాలు, కేంద్ర విద్యాసంస్థల్లో టీచర్ల కేడర్‌లో రిజర్వేషన్ల చట్టం 2019ని అమలుచేయాలని ఆదేశించింది. ఎస్ఎన్ పాండే అనే ప్రముఖుడు దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం వెంటనే కేంద్రంతో పాటు ఐఐటిలన్నింటికీ కూడా వర్తించేలా ఆదేశాలు జారీచేసింది. ఐఐటిలు పూర్తిస్థాయిలో రిజర్వేషన్ విధానాలు అమలుచేయాలని కోరింది. ఇప్పటి వరకూ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు సుప్రీం గుర్తించింది. జస్టిస్ ఎంఆర్‌షా, సిటి రవికుమార్ న్యాయమూర్తులున్న బెంచ్‌పైకి విచారణకు వచ్చిన ఈ పిటిషన్‌పై వాదోపవాదనలువిన్న తర్వాత కేంద్ర విద్యాసంస్థలు టీచర్స్ కేడర్ రిజర్వేషన్ చట్టం 2019ను తప్పకుండా అమలు ≫2



ప్రమాదస్థలంలో మృతిచెందిన కూలీలు

## రోడ్డు మరమ్మతు కూలీలపై దూసుకెళ్లిన లారీ

### నెల్లూరు జిల్లా గుడ్లూరులో ఘోర ప్రమాదం

### నలుగురు అక్కడికక్కడే మృతి, పలువురికి గాయాలు

**గుడ్లూరు(నెల్లూరు), డిసెంబరు 20, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని గుడ్లూరు వద్ద 5వ నెంబరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం మంగళవారంజరిగింది. ఈ ప్రమాదంలో రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తున్న కూలీలు నలుగురు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే... మాధవరావు (45), ఎస్‌కే కాశీం (40), ఓ.సుబ్బానాయుడు(45), సాయి(28), పడమేకల రవీంద్రలు కాంట్రాక్టర్ దగ్గర రోడ్డు పనులు చేస్తుంటారు. ఈ క్రమంలోనే గుడ్లూరులోని జాతీయ రహదారిలో రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తుసున్నారు.

వీరు మధ్యాహ్నాం భోజనంచేసి మళ్లీపనులు ప్రారంభించారు. పనులు చేస్తున్న వారి మీదుగా కావలి-నుంచి ఒంగోలు వెళ్తున్న లారీ అతి వేగంతో దూసు కెళ్లింది. డ్రైవర్ నిద్రమత్తులో అతివేగంతో లారీని నడపడం వల్ల ఆ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఉలవపాడుమండలం చాగొల్లు గ్రామా నికి చెందిన మెండ సాయి(28), ≫2

## రాజ్యసభ వైస్‌చైర్మన్ ప్యానెల్లో విజయసాయి

### ప్రకటించిన రాజ్యసభ చైర్మన్



**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబరు 20, ప్రభాత వార్త:** రాజ్య సభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత విజయసాయి రెడ్డిని రాజ్యసభ వైస్ చైర్మన్ ప్యానెల్‌లోకి తీసుకుంటున్నట్టు రాజ్యసభ చైర్మన్ జగదీప్‌ధంఖర్ మంగళవారం రాజ్య సభలో ప్రకటించారు. వైస్-చైర్మెన్ల ప్యానెల్‌కు తిరిగి నామినేట్ చేసినందుకు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్‌దంఖర్, ప్రధాని నరేంద్రమోడీ, పార్ల మెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. తన తోటి సమాచారసభ్యులు సంతృప్తి చెందేలా రాజ్యసభ సజావుగా జరిగేలా తనవంతు ప్రయత్నిస్తానని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు.



## హైడ్రోజన్‌తో నడిచే వందే మెట్రో రైళ్లు

### వచ్చే డిసెంబర్‌లో పట్టాలపైకి

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** భారత్ రైల్వేలు ఆధునీకరణ దిశగా జట్‌స్పీడుతో పరుగులు పెడుతున్నాయి. వచ్చే ఏడాదికల్లా దేశీయంగా తయారుచేస్తున్న మొట్టమొదటి హైడ్రోజెన్ ఇంధన ఆధారిత ట్రైన్‌ను ప్రవేశపెడుతున్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ రైలుకు వందే మెట్రో అని పేరుపెట్టినట్లు తెలిపారు. 1950లోను, 1960లలో డిజైన్ చేసిన రైళ్ల స్థానంలో ఈ వందే మెట్రోలు ఇక పట్టాలపై పరుగులుపెడతాయని చెప్పారు. 2023 డిసెంబరునాటికల్లా మొదటిరైలు పట్టాలెక్కుతుందన్నారు. ఈ డిజైన్ వచ్చే మే లేదా జూన్ నాటికి ఆమోదం పొందుతుందని అన్నారు. వందే మెట్రోరైలు మధ్యతరగతి, నిరుపేదలకు సైతం అందుబాటులోకి వస్తుందని కేంద్ర మంత్రిచెప్పారు. సంపన్నకేటగిరీల కోసం ఎప్పుడూ రైల్వే ఫోకస్ పెట్టడంలేద న్నారు. వారికోసం అనువైన కేటగిరీ ≫2



మంగళవారం మీడియాతో మంత్రి అంబటి

## నాపై ఆరోపణల్లో నిజం లేదు

### మంత్రి అంబటి

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), డిసెంబరు 20, ప్రభాతవార్త :** ప్రతిపక్షాలు తనపై చేస్తున్న ఆరో పణల్లో ఏ మాత్రం నిజంలేదని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళ వారం ఇక్కడి విలేకరులతో ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేసే దుర్బుద్ధి, కల్మషమైన మనస్సు తనకు లేదని మంత్రి రాంబాబు అన్నారు. జనసేన పార్టీ నాయ కులు వక్రభాష్యం చెప్పి తనపై లేనిపోని ఆరోప ణలు చేస్తున్నారన్నారు. డ్రైయినేజీలో పడి మృతి చెందిన అనీల్‌తో పాటు మరొక వ్యక్తి వీరబ్రహ్మం, రెస్టారెంట్ యజమాని కొండలరావులు కూడా మృతిచెందారని మూడు కుటుంబాలకు న్యాయం చేయాలని తాను ఆలోచించానన్నారు. మృతి చెందిన కార్మికులకు రెస్టారెంట్ యజమాని కొండల రావు కుటుంబసభ్యులు ఒక్కొక్కరికి రూ.2.50 లక్షల చొప్పున మధ్యవర్తుల ద్వారా ఇప్పించారని, అయితే బిల్డింగ్ యజమాని కూడా చనిపోవడంతో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందగానే ఆ రెండున్న లక్షలు రెస్టారెంట్ ≫2

## ఐక్యంగా దళిత సామాజిక వర్గాలు

### ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

### మంత్రి మండలిలోనూ 72 శాతం ఆవర్గాలకే



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి


**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకతీతంగా దళిత సామాజిక వర్గాలు ఐక్యంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి ఉద్బోదించారు. దళిత నడుమ ఉపకులాల సమస్యలేకుండా అంతా సంఘీభావం, సమన్వ యంతో కలిసి ఉన్నప్పుడే సంక్షేమాభివృద్ధి ఫలాలు చేతికి అందుతాయన్నారు. మహిళాభ్యుదయ, పేదవర్గాలకు విద్యా, వైద్య సదుపాయాలను అందు బాటులోకి తీసుకుని వచ్చిన ఘనత సిఎం జగన్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళల సంక్షేమానికి ఇచ్చిన ప్రాధాన్యను ఇస్తున్నారన్నారు. ఈ వర్గాలకు ఆయన సొంతం(ఓన్) చేసుకున్నార న్నారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామలో దళిత చైతన్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉండే సాధించలేనిదన్నారు. సీఎం జగన్ ఈ వర్గాలన్ని తనవని, వారు విద్యాపరంగా అభివృద్ధి చెందితే పేదరికం ఉండదని భావిస్తారని తెలిపారు.

తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన, ఆర్థిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా సీఎం జగన్ నిలుస్తున్నారన్నారు. తమ మంత్రి మండలిలో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేసి అనేక ఫలితాలను సాధిస్తున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మూడేళ్లపాలన సాగిందన్నారు. హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. హక్కులు, వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు చేపట్టారన్నారు. రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు.

తన సుదీర్ఘపాదయాత్రలో ఎన్నో సమస్యలను గమనించానన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఏంకోరుకుంటున్నారన్నది గమనించానన్నారు. మన రైతులు వారి రెక్కలకు మరింత బలం కావాలని కోరుకుంటున్నానన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారస్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండి జగన్మోహనరావు, శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్మోహనరావులు విద్యావంతులైనందున, అణచివేతను తెలిసిన వారైనందున రాజకీయాలకతీతంగా ఆత్మీయ సమ్మేళాన్ని నిర్వహించారన్నారు, అందుకే నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు తాను రాజకీయాల కతీతంగామాట్లాడుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలువర్గాలన్ని కలిసి ఉండాలనే సదు ద్దేశం మంచిదన్నారు. ఎక్కడా ఉప కులా లంటూ వేర్పాటు ఉండకూడదన్నారు. ≫2

## కాప్ -15 సదస్సులో జీవ వైవిధ్య ఒప్పందానికి ఆమోదం

5లో



## 23 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

### దేశ విదేశాలనుంచి 1500 పైగా ప్రతినిధులు రాక

**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఏర్పాటుకు సర్వంసన్నద్ధమైంది. కృష్ణా జిల్లా తెలుగు రచయితల సంఘం, తానా, సిలికానంధ్ర సిద్దార్ధ అకాడమీల సంయుక్త సహాకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ సభలు ఈ నెల 23న ప్రారంభమవుతాయి. 24వ తేది ముగుస్తాయి. సిద్దార్ధ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం(రాజరాజ నరేంద్ర సభా ప్రాంగణం)లో ఈ పోటీలు 23 ప్రారంభమవుతాయి. ప్రారంభసభకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడు ముఖ్యఅతిధిగా హాజరవుతారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ్య వేదికపై జరిగే సభకు పూర్వపు అధికార భాషా సంఘం అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. తెలంగాణా ప్రభుత్వ గౌరవ సలహాదారు డాక్టర్ కెవి రమణాచారి సభలో ప్రసంగిస్తారు. స్వాగత ప్రసంగం గుత్తి ≫2

వార్త

శిక్ష లేని తప్పు చేయగలవాడు రాజకీయవేత్త.
-జాన్ లాసెటర్

-ఉమాపతి పద్మనాభశర్మ

# ఆర్థిక విధానాలపై ఏదీ ఆత్మపరిశీలన?

శక్తికి మించిన సహాయంకానీ సహకారం కానీ చివరకు కార్యక్రమాలు చేయడం అంత మంచిది కాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వచ్చే ప్రమాదం విస్మరించకూడదు. ఏదో ఒకటి రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ అదేపనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు గానీ, ప్రభుత్వానికిగానీ ఒకనాటికి చేతులు ఎత్తకతప్పదు. దివాలా బాటపట్టే అవకాశాలులేకపోలేదు. ఎన్నోసంస్థలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది అప్పుల బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలా అనేది వ్యక్తినిగానీ, కుటుంబాన్నిగానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. భారతదేశంలో తెలుగురాష్ట్రాలతో సహా ఎన్నో రాష్ట్రప్రభుత్వాలు వెచ్చిస్తున్ననిధులు, ఖర్చులు వస్తున్న ఆదాయం, చేస్తున్న అప్పులు తదితర అంశాలు పరిశీలిస్తే అప్పుల బాట వైపు పయనిస్తున్నాయేమోనని ఆర్థిక నిపుణులే ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. ఇష్టానుసారంగా ఖర్చులు పెడుతున్నారు. ఇలా ఎంత కాలం కొనసాగిస్తారు? అప్పులు పుట్టని పరిస్థితి వస్తే ఏం చేస్తారు? ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యయాన్ని పటిష్టమైన ప్రణాళిక ప్రకారం వెచ్చించాలి. కానీ కొన్ని రాష్ట్రాలు ఆ బాటలో పయనించటం లేదేమోనని అనిపిస్తున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాల అప్పుల జాబితాపై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం లోక్‌సభలో కేంద్రం వివరాలను ప్రకటించింది. రాష్ట్రాల అప్పుల గురించి కొందరు పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రం ఆర్థిక శాఖా సహాయశాఖ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా వెల్లడించారు.దేశంలోనే అప్పుల్లో తమిళనాడు దాదాపు ఆరు లక్షల యాభై తొమ్మిది వేల కోట్లు అప్పుతో మొదటి స్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్ ఆరు లక్షల యాభై మూడు కోట్లతో రెండో స్థానంలో ఉండగా, మహారాష్ట్ర ఆరు లక్షల ఎనిమిది వేల కోట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఇక తెలుగురాష్ట్రాల విషయం పరిశీలిస్తే ఎనిమిదో స్థానంలో ఆంధ్రప్రదేశ్, పదకొండో స్థానంలో తెలంగాణా రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణా రాష్ట్రం అప్పులు భారీగానే పెరుగుతున్నాయి. అయిదేళ్లలో రాష్ట్రం అప్పులు తొంభై నాలుగు శాతానికి పెరిగినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. 2018లో లక్షా అరవై వేల కోట్లు ఉన్న అప్పులు 2020 నాటికి మూడు లక్షల పన్నెండు వేల కోట్లకు చేరుకున్నట్లు కేంద్రం వివరించింది. గత మూడేళ్లలో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలోనూ అప్పుల శాతం పెరుగుతున్నట్లు తెలిపింది. ఇక ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఆర్థికంగా అత్యంత దారుణంగా ఉంది. నెల నెలా జీతాలు ఇవ్వడానికి కూడా వెతుక్కోవలసి వస్తున్నది. 'పిట్టను కొట్ట పొయ్యిలో పెట్ట' అన్నట్టుగా ఉంది. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్య రేఖకు దిగువన వున్న లక్షలాది నిరుపేద బడుగు బలహీన వర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్ని రకాల సహకారం అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. ప్రజాస్వామ్యవాదులెవరూ దీనిని వ్యతిరేకించరు, వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరు మీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? సంక్షేమ పథకాల్లోగానీ, అటు ప్రాజెక్టుల నిర్మాణాల్లోగానీ కోట్లాది రూపాయల ప్రజాధనం దళారుల పాలవుతున్న మాట వాస్తవం కాదా? బీడు భూములకు నీరు అందించి సస్యశ్యామలం చేసే పవిత్రాశయంతో చేపట్టిన నీటి ప్రాజెక్టుల విషయంలో ఎంతఅవినీతి జరుగుతున్నదో మనసుపెట్టి ఆలోచించాలి. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటినుంచో వున్నా ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. సంక్షేమ కార్యక్రమాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధి శాఖ కొన్ని లక్షల కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి దేశవ్యాప్తంగా వెచ్చించారు. ఏపద్దు కింద ఎన్ని వేల కోట్ల రూపాయలు వెచ్చించారో అధికారులకే లెక్కలు తెలియని పరిస్థితి. దారిద్ర్య రేఖకు దిగువన వున్న లక్షలాది కుటుంబాలను ఆదుకొని వారిని ఆ దుర్భర పరిస్థితులను దాటించామని అంకెలతో సహా వివరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో నిరుపేదలు 20శాతానికి మించరని చెప్తున్నారు. కానీదారిద్ర్య రేఖకు దిగువన వున్న తెల్లకార్డుల సంఖ్య పరిశీలిస్తే 80 శాతం పేదలేనని బయట పడుతుంది. అటు గ్రామీణాభివృద్ధి శాఖ చెప్తున్న లెక్కలు, ఇటు పౌర సరఫరాల శాఖ చెప్తున్న లెక్కలు రెండూ రికార్డుల పరంగానే అందిస్తున్నారు. రెండూ ప్రభుత్వ విభాగాలే. ఇందులో ఏది సత్యం? ఏది అసత్యం? పాలకులకు తెలియంది కాదు. దళారుల ఆట కట్టించలేని దౌర్భాగ్య పరిస్థితి. ఇక పొదుపన్నది ఏనాడో మరిచిపోయారు. పైకి ఏమీ చెప్పకున్నా, మరింత గంభీరంగా వున్నా రెండు రాష్ట్రాల్లోనూ ఆర్థిక ఇబ్బందులు ఎప్పుడో ప్రారంభమయ్యాయి. అందుకే పాలకులు చేస్తున్న వాగ్దానాలు అమలు చేయాలంటే నిధుల కొరత అడ్డు వస్తున్నది. తెలుగురాష్ట్రాల్లో ఎన్నో పథకాలు నిధుల కొరతతో నత్తనడకన నడుస్తున్నాయి. మరొక పక్క చేసిన అప్పులకు వడ్డీయే వేలాది రూపాయలు చెల్లించాల్సి వస్తున్నది. పథకాలు, ప్రాజెక్టులు పూర్తిచేయాలంటే అప్పులు రెట్టింపు అయ్యే అవకాశాలున్నాయి. అవి ఎలా తీర్చాలి? నిధులు ఎక్కడ నుంచి తెస్తారు? తదితర అంశాలను పెద్దలు ఆలోచించాలి. ప్రభుత్వ విధానాలు, పథకాలు ఆహ్వానించదగినవే. కానీ అందుకు తగిన నిధులు గూర్చి కూడా దృష్టిలో పెట్టుకుని అడుగులు వేయాలి.

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

సినీ నటులు ముఖానికి రంగు పూసుకుని అవసరమైనప్పుడు మాత్రమే నటిస్తారు. కానీ రాజకీయ నాయకులు ఎల్లవేళలా నటిస్తారు.



కోన ప్రభాకరరావు

## ప్రజావాక్కు



### పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వందనగరాలలో ఢిల్లీ,పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలు స్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకున్నాయి.ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధానకాలుష్య కారకాలుగా మారాయి.ఏళ్లతరబడిగా పరిశ్రమలు వెదజల్లేవాయు, రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతుచిక్కని వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయన వ్యర్థాలు భూమి మీద పచ్చటి పంట పొలాలను, చెరువులను, కుంటలను, గాలిని కలుషితం చేస్తున్నా,ప్రజలఉసురుతీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు స్పందించి పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్యకారకాలుగా ఉన్న పరిశ్రమలపై కొరడా ఝుళిపించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మాటలే కానీ చేతలు లేవు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అవినీతి అక్రమాలపై ప్రసంగాలు ఆపార్టీపై అనేక విమర్శలు చేస్తుంటుంది.బిజెపి ప్రతిపక్షాలు ప్రభుత్వాలను కూడా అదే విధంగా విమర్శిస్తుంటుంది. ఆ పార్టీ అగ్రనాయకులు అందుకోసమే తరచూ రాష్ట్రాలలో పర్యటిస్తుంటారు. అయితే ధరలను తగ్గించలేని, నల్లధనాన్ని వెనక్కి రప్పించలేని పేదల బ్యాంకుఖాతాల్లో డబ్బులు జమ చేయలేని, రెండుకోట్ల ఉద్యోగాలు ఇవ్వలేని రైతుల ఆదాయం రెట్టింపు చేయలేని, ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేని బిజెపి నాయకులకి రాష్ట్రాల్లో పర్యటిస్తు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రభుత్వాలను విమర్శించే హక్కు ఉంటుందా?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### వెయ్యినోటు ముద్రించాలి

నోట్ల రద్దులో భాగంగారద్దు అయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది.రద్దుచేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యి నోటుని మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థంకావడం లేదు.బ్యాంకులు, ఎటిఎంలలో కూడా రెండువేల నోటు కనిపించడం లేదు. పెద్ద, పెద్ద వ్యాపారాలు, లావాదేవీల్లో ఐదువందల నోట్లని వాడటం చాలా అసౌకర్యంగా ఉంటోంది.

-పసునూరి శ్రీనివాస్,మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

గ్రామాల్లోను, పట్టణాల్లోను తరచుగా విద్యుత్ తీగలు తెగిపడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా 33కెవి విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటీవల వైఎస్సార్ కడప జిల్లాలో పొలంలో విద్యుద్ఘాతంతో ఇద్దరు కౌలు రైతులు, ఒక కూలీ చనిపోయారు. కాకినాడలో మూడు సంవత్సరాల బాబు విద్యుద్ఘాతానికి గురైప్రాణాలు కోల్పోయాడు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌సిబ్బంది నిర్లక్ష్యంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగక ముందే తగిన రక్షణ చర్యలు తీసుకోవడం వల్లనే ప్రాణాలు రక్షించగలం. జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా వెళ్లిన విద్యుత్ లైన్లను వెంటనే మార్పు చేయాలి. పొలాల మధ్యగా వెళ్లిన విద్యుత్ లైన్లు ఎత్తు పెంచేలా చర్యలు చేపట్టాలి. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలి.

- భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### మానవ హక్కుల ఉల్లంఘన

ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక హత్యకు గురవుతోందని ఐక్యరాజ్యసమితి ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది.మహిళలు, బాలికల విషయంలో ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రస్థాయిలో జరుగుతోందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. కొవిడ్-19 మహమ్మారి తదితర ఉత్తీర్ణత కారణంగా కుటుంబ ఆర్థికపరిస్థితులు తలకిందులు అవడం వల్ల ఆడవారిపై శారీరక హింసపెరిగింది. ఆన్‌లైన్ ద్వారా కూడా మహిళలు, బాలికలుహింసనుఎదుర్కొంటున్నారు.ఫొటోలమార్ఫిడి, లైంగిక వేధింపులు, అసభ్య పదజాలంతో దూషణలు ఎక్కువైనాయి.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వ్యవస్థలు బలోపేతం కావాలి!

సమర్థతే కాకుండా దృఢమైన వ్యక్తిత్వం కలవారినే ముఖ్య ఎన్నికల అధికారిగా నియమించాలన్న సుప్రీంకోర్టు సూచన ప్రతి ఒక్కరూ స్వాగతించాలి. ఒక్క ఎన్నికల సంఘమే కాదు, రాజ్యాంగ వ్యవస్థలన్నీ కాలక్రమంలో బలోపేతం అవ్వాల్సిందే. కానీ దురదృష్టవశాత్తు ఏ ప్రభుత్వం వచ్చినా వాటిని తన రాజకీయ అవసరాలకు దుర్వినియోగం చేయడం, బలహీనపరచడం పరిపాటి అయింది. రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ రాజ్యాంగ వ్యవస్థల బలోపేతానికి తమవంతు సహకారం అందించాలి. ఆ దిశగా గట్టి కృషి జరగాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమూలంగా మారుతోన్న సమాజ దృశ్యం!

ప్రపంచ దిగ్గజసంస్థల సిఈఓలుగా భారతీయులు తమసత్తా చాటుతుండడంతో ఆప్రభావం భారతీయులపై బలంగా కనిపిస్తోంది. అనేకానేక ఆవిష్కరణలకు అంకురార్పణ ఇక్కడే జరుగుతోంది.చివరకు కరోనా టీకా తయారీ-ఉత్పత్తి, పంపిణీ ఇక్కడి నుంచే ప్రపంచ నలుమూ లలా చేరుకోవడంతో ప్రశంసల వర్షంలో భారత్ తడిసిముద్దయిం ది. ఇంత స్పష్టంగా సమాజంలో సమూల మార్పుకనిపిస్తున్నా ఇదంతా ప్రజలబలమైన క్రియాశీల భాగస్వామ్యంతో జరుగుతోం దని అగుపిస్తున్నా ఇదిపెట్టుబడిదారులకు మాత్రమే ఉపకరించే, వారి దోపిడీకి దోహదపడేదని వామపక్ష తీవ్రవాదులు ముఖ్యంగా మావోయిస్టులు సన్నాయినొక్కులు నొక్కడం చూస్తుంటే దేశంలో కోట్లాది మంది కోటీశ్వర్లు, పెట్టుబడిదారులున్నారా? అని విస్తుపోకతప్పదు.



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భారత నైపుణ్యాల నివేదిక -2023 అంచనాల ప్రకారం కొత్త సంవత్సరంలోనూ టెక్ విద్యార్థులే ఎక్కువ ఉద్యోగాలు ఎగురేసుకుపోయే అవకాశముంది. వర్తమాన సంవత్సరంలోనూ వీరే విజయవిహారం చేశారని ఆ నివేదిక వెల్లడించింది. దీంతోమార్కెట్ అవసరం ఏమిటో స్పష్టమవుతోంది. బి.టెక్ తత్సంబంధిత కోర్సుల కోసం కొత్తతరాలు పరుగులు పెడుతున్న దృశ్యం స్పష్టాతీస్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు గురుకులాల్లో గురుశుశ్రూష, శాస్త్రజ్ఞాన సముపార్జన జరిగేది. వర్తమానంలో సమాజానికి ఉపయుక్తమైన విద్య, విజ్ఞానం, శాస్త్రాల పరిజ్ఞాన అధ్యయనం నైపుణ్యంగల విద్యావేత్తల, ప్రొఫెసర్, డీన్ల వద్ద విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు అధ్యయనం చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి) ద్విదశాబ్ది ఉత్సవాలు ముగిశాయి. ఇందులో ఎందరో ప్రముఖులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు, పరిశ్రమలు, సేవల రంగాల్లో ఇతర వ్యాపారాల్లో రాణించిన వారు ఈఉత్సవాల్లో భాగస్వాములై విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.అటు సాంకేతిక విద్య, ఇటు మేనేజ్‌మెంట్ నైపుణ్యం ఇప్పుడు సంపదసృష్టికి చక్రాల్లా పనిచేస్తున్నాయి. అలా అభివృద్ధి రథం పరుగులు పెడుతున్న తీరు అందరి కళ్లకు కనిపిస్తోంది. ఉన్నత లక్ష్యాలు,ప్రణాళికలు, వాటిని సాకారం చేసుకునేందుకు సాధన నైపుణ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఔపోసన పట్టాల్సిన సందర్భమిది. ఐటి, సాఫ్ట్‌వేర్ రంగాలు సతతహరితంగా కనిపిస్తున్నాయి. కారణం అవి ఆధునిక విజ్ఞానానికి, సాంకేతికతకు పునాదులు కావడం. కొత్త ఆలోచనలు, వాటి ఆధారంగా నూతన ఆవిష్కరణలతో యువత పనిచేయడానికిఆసక్తి చూపుతోందని నాస్కామ్ తాజా నివేదిక చెబుతోంది. 1990-2010 సంవత్సరాల మధ్య పుట్టిన జెడ్ జనరేషన్ అయితే మరింత దూకుడుతో ఐటిరంగంలో తమ ప్రతిభాపాటవాల్ని ప్రదర్శించే వీలుందన్న మాట వినబడుతోంది. అలా లక్షల సంఖ్యలో ఉద్యోగాల్ని పరిశ్రమలు సృష్టించనున్నాయి. వర్తమానంలోనూ పెద్దసంఖ్యలో ఈరంగంలో కొలువుల్ని యువత సంపాదించింది. రీ షేపింగ్ ది ఫ్యూచర్ లక్ష్యంతో అడుగులు పడుతున్నాయి. అందుకు జెడ్ జనరేషన్ కీలక పాత్ర నిర్వహించబోతోంది. 1991-1996 మధ్యకాలంలో జన్మించిన వారిని 'మిలీనియర్స్'గా పిలుస్తున్న విషయం విదితమే. వీరు వర్తమానంలో దుమ్ము రేపుతున్న సంగతి స్పష్టంగా కనిపిస్తోంది. వీరి సంఖ్య ఎక్కువ అన్న విషయం గణాంకాలు చెబుతున్నాయి.వీరిప్రతిభ వైదుష్యం, అవగాహన, అంకితభావం, ఆవిష్కరణల గుణం కొత్త తరాలకు స్ఫూర్తినిస్తోంది. అటు పరిశ్రమలు సంస్థలు,మార్కెట్, వీటి అవసరాలకనుగుణంగా మానవ వనరులను అందించే విద్యాసంస్థలు నైపుణ్య కేంద్రాలు ఇలా ఎకోసిస్టం ఎప్పుడో పురుడుపోసుకుంది. తరం మారినప్పుడల్లా అవసరాలు పెరిగినప్పుడల్లా వాటి ఉన్నతీకరణ జరుగుతోంది. అదిప్పుడు శిఖరాయమానంగా కనిపిస్తోంది.ఇప్పుడు తెలంగాణ ముఖ్యంగా హైదరాబాద్ నగరం దాని శివారు ప్రాంతాలు ప్రపంచ సాంకేతిక పరిమళాలు వెదజల్లుతున్నాయి. అనేక




అంతర్జాతీయ సంస్థలు, కర్మాగారాలు,కార్యాలయాలు ఇక్కడ కొలువుదీరాయి. దాంతో దృశ్యం మొత్తం రెండు దశాబ్దాల్లోనే మారిపోయింది. ద్వితీయశ్రేణి నగరాలు, పట్టణాల్లో హబ్‌లు వెలుస్తున్నాయి. ఎటు చూసినా క్లస్టర్లు, హబ్‌లు, వ్యాలీలు వర్తమాన సాంకేతిక సొబగులతో గుబాళిస్తున్నాయి. స్టార్టప్స్, ఇంక్యుబేటర్ల సంస్కృతి విరాజిల్లుతోంది. కొత్త తరాలకు ఉపాధి వీటి ఆధారంగానే అందుతోంది. తాజా పరిశీలనలో సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో తెలంగాణ మూడవ స్థానంలో ఉంది. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల తయారీ ఎగుమతి రంగంలో దశాబ్దానికిపైగా నగరం కీలకస్థానంలో నిలిచింది. నాస్కామ్ లాంటి అధికారిక సంస్థలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నారు. కేవలం ఐటి,సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, వాహన తయారీ తదితర రంగాలకే కాక వ్యవసాయరంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు గణనీయమైన కృషి జరుగుతోంది. కొత్త ఆవిష్కరణల కోసం ఎన్నో అంకుర సంస్థలు పనిచేస్తున్నాయి. మేలైన ఫలితాలు కనబడుతున్నాయి. నిజామాబాద్ కన్వాల్ రేఖి రూరల్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.ఇలాంటి కేంద్రాలు పలుచోట్ల రాబోతున్నాయి. వివిధ సంస్థలు వివిధ లక్ష్యాలతో ఈ రకమైన అంకుర సంస్థలకు జీవంపోస్తున్నారు.ఆక్సిజన్ అందిస్తున్నారు. వ్యవసాయం, ఆధునిక పద్ధతిలో చేయాలన్న ఆసక్తిగల కొత్తతరం ఇప్పటికే అనేక అద్భుతాలు సృష్టించిన సంగతి ప్రసార-ప్రచార మాధ్యమాల్లో కనిపిస్తూనే ఉంది. క్షేత్రస్థాయిలో రకరకాల యంత్రాలు అందుబాటులో కనిపిస్తున్నాయి. సంప్రదాయేతర పద్ధతిలో రైతులు పసిడిపంటలు పండిస్తున్నారు. ఇక తాజాగా ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం ఆపిల్‌సంస్థ సహకారంతో టాటా సంస్థ భారత్‌లో 'ఐఫోన్' తయారు చేయబోతోంది.అలాగే సెమీకండక్టర్లు తయారు చేయనున్నది.ఇప్పటికే వేదాంత గ్రూపు తైవాన్‌కుచెందిన ఫాక్స్‌కాన్‌తో కలిసి గుజరాత్‌లో సెమీకండక్టర్ల తయారీకి రంగం సిద్ధం చేసింది. మచ్చుకు మాత్రమే ఈ సమాచారం. ఇలాంటి ప్రాజెక్టులు అన్ని రంగాలలో దర్శనమిస్తున్నాయి. పెద్దఎత్తున ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో భారీ పెట్టుబడులు పెడుతున్నారు. ఉత్పాదకత పెరుగుతోంది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్‌లోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉండటమంటే భారత సమాజం సమూలంగా మారుతున్నదనేగా అర్థం. ఫైబర్ కేబుల్ ద్వారా గ్రామపంచాయతీలను అనుసంధానం చేస్తూ సైబర్ విప్లవం వెల్లువెత్తుతోంది. ఇంటింటా ఇంటర్నెట్‌లు ప్రపంచాన్ని తెరముందుకు తీసుకొస్తోంది. 4జి, 5జిసేవలు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా గరిష్టంగా భారత్‌లోనే ప్రజలు వినియోగిస్తున్నారు. డేటా ఛార్జీలు చాలా తక్కువ కావడం అదనపు ఆకర్షణగా కనిపిస్తోంది. ప్రపంచ దిగ్గజసంస్థల సిఈఓలుగా భారతీయులు తమసత్తా చాటుతుండడంతో ఆప్రభావం భారతీయులపై బలంగా కనిపిస్తోంది.అనేకానేక ఆవిష్కరణలకు అంకురార్పణ ఇక్కడే జరుగుతోంది.చివరకు కరోనా టీకా తయారీ-ఉత్పత్తి, పంపిణీ ఇక్కడి నుంచే ప్రపంచ నలుమూలలా చేరుకోవడంతో ప్రశంసల వర్షంలో భారత్ తడిసిముద్దయింది. ఇంత స్పష్టంగా సమాజంలో సమూల మార్పుకనిపిస్తున్నా ఇదంతా ప్రజలబలమైన క్రియాశీల భాగస్వామ్యంతో జరుగుతోందని అగుపిస్తున్నా ఇదిపెట్టుబడిదారులకు మాత్రమే ఉపకరించే, వారి దోపిడీకి దోహదపడేదని వామపక్ష తీవ్రవాదులు ముఖ్యంగా మావోయిస్టులు సన్నాయినొక్కులు నొక్కడం చూస్తుంటే దేశంలో కోట్లాది మంది కోటీశ్వర్లు, పెట్టుబడిదారులున్నారా? అని విస్తుపోకతప్పదు. వారి విశ్లేషణకు ఓ నమస్కారం చెప్పలేక ఉండలేం. వారు పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అని వాదించే వారినుంచి ఇంతకుమించి ఏమి ఆశించగలంగనుక. ●

# ఆరోగ్య భద్రత అందరికీ అందాలి

రావుశ్రీ

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా భారతదేశంలో అందరికీ ఆరోగ్య భద్రత చేకూరాలి. 2030 నాటికి ఈ లక్ష్యం చేరాలని నిర్ణయించుకున్నారు.అయితే నేటికీ మనదేశంలో 41 శాతంలోపు మాత్రమే ఆరోగ్య భద్రత అందుకున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఇటీవల తెలిపింది. దీనిలో 30శాతం మహిళలు, 37శాతం మగవారు ఆరోగ్యభద్రత కలిగి ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా మనదేశంలో సిక్కు, ముస్లిం మైనారిటీల ప్రజలు, ఇతర బడుగు బలహీన వర్గాల ప్రజలు, గిరిజన ప్రజలు ఆరోగ్య భద్రతలో అట్టడుగున ఉన్నారు. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ (యు.హెచ్.సి) అందరికీ అందుబాటులోకి తేవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది. అయితే ఇటీవల వచ్చిన కొవిడ్ మహమ్మారి వలన ఎన్నో లక్షల మంది అకాల మరణం పొందటంతో మన ప్రభుత్వ ఆరోగ్యరంగం ఎంత బలహీనంగా ఉందో అందరికి తెలియవచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించాలి. ఆరోగ్య భారత్, ఆయుష్మాన్ భారత్ అనే పేర్లతో అందరికీ ఆరోగ్యం అని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పయనిస్తోంది. అయితే సరైన మౌలిక సదుపాయాలు, ఆస్పత్రులు, వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ అవసరాలకు అనుగుణంగా లేకపోతే ఆశించిన ప్రయోజనం చేకూరదు అని గ్రహించాలి. 2018 సెప్టెంబర్ నెలలో ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం ప్రవేశపెట్టినా 2020-21లో కరోనా కాలంలో ఎన్ని ప్రాణాలు గాల్లో కలిసిపోయాయో ఇకనైనా సమీక్ష చేసుకోవాలి. పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా ఆరోగ్య భారత్‌ని నిర్మించలేం. తగినన్ని సదుపాయాలు, వైద్యులు, ఆస్పత్రులు, ఆర్థిక పరిపుష్టత ద్వారా



నే సాధ్యం అని గ్రహించాలి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలి. శాస్త్రీయ విజ్ఞానం కలిగించే విధంగా పాఠ్యాంశాలు ఉండాలి. మూఢనమ్మకాలు ప్రబోధించే వారిని దూరంగా ఉంచాలి. ఈరోజుకి ప్రభుత్వ ఆస్పత్రిలో తగినన్ని సదూపాయాలు, వైద్యులు లేరు. కనీసం అన్ని రకాల రక్తపరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు లేవు. స్పెషలిస్ట్ డాక్టర్లు లేరు. అందుచేతనే ప్రతీఒక్కరూ ప్రతీ చిన్న అనారోగ్యానికి ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ, జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. అక్కర్లేని పరీక్షలు చేస్తూ డబ్బులు దోచుకుంటున్న వైనం సర్వసాధారణంగా కనిపిస్తుంది. కొవిడ్ కాలంలో డోలో 650 మాత్రలు, జింక్ సప్లిమెంటరీ వంటి టాబ్లెట్ల ద్వారా డాక్టర్లు, ఫార్మా కంపెనీలు ఎన్ని కోట్ల రూపాయలు ఆర్జించినారో ఇటీవల పలు నివేదికలు చెబుతున్నాయి.ప్రజల్లో చాలా మందికి దాదాపు 87 శాతం మందికి ఆరోగ్య భద్రత చేకూర్చడంలో దేశంలోనే కేరళ, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో ఉండగా, బీహార్ 17 శాతం ప్రజలకు, డబుల్ ఇంజన్ సర్కారు అని చెబుతున్న ఉత్తరప్రదేశ్ 16 శాతం మంది ప్రజలకు మాత్రమే ఆరోగ్య భద్రత చేకూర్చడం జరిగింది అని నివేదికలు చెబుతున్నాయి. నార్వే, స్వీడన్, ఫిన్లాండ్ వంటి దేశాలను ఆదర్శంగా తీసుకుని మన ప్రభుత్వాలు ప్రజలకు కావలసిన విద్య,వైద్యం అందించేందుకు కృషి చేయాలి. క్యూబా, వియత్నాం, వంటి దేశాలు ఎలా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాయో మనం కూడా ఆ బాటలోనే పయనించాలి. అప్పుడు మాత్రమే మన స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన విద్య, వైద్యం అందరికీ అందుతుంది. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది అని పాలకులు ప్రభుత్వాలు గ్రహించాలి. ●

# సామాజిక సమీకరణాలు బిజెపికి లాభిస్తాయా!



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

భారతీయ జనతాపార్టీ బలం ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితం అనే భావనను చెరిపేయడానికి దక్షిణాది రాష్ట్రాల్లో అధికార పగ్గాలు చేపట్టాలని ఆ పార్టీ ఎంతో పట్టుదలగా ఉన్నా ఇప్పటివరకూ కర్ణాటక రాష్ట్రానికే పరిమితమైంది. దక్షిణాది కర్ణాటకయేతర రాష్ట్రాలలో బలోపేతం కావాలంటే ఆ పార్టీకి వచ్చే సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ఎంతో కీలకమైనవి. కర్ణాటక ఎన్నికల తర్వాత దక్షిణాన 2023 చివరిలో తెలంగాణ, 2024లో లోక్‌సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో గత మూడున్నర దశాబ్దాలుగా వరుసగా రెండోసారి ఏపార్టీ అధికారం చేపట్టలేదు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ వ్యతిరేకతను ఎండగడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలో కూర్చోబెడుతున్నారు.ఈ ప్రభుత్వమార్పు సంప్రదాయ అధికార బిజెపికి ముచ్చెమటలు పట్టిస్తోంది.కర్ణాటకలో చరిత్రను తిరగరాసి బిజెపి దక్షిణాన కూడా బలోపేతం అవుతుందని నిరూపించాలని ఆ పార్టీ పట్టుదలగా ఉంది. ఇక్కడ విజయం సాధిస్తే ముఖ్యంగా తెలంగాణలో అధికారంపై దృష్టి కేంద్రీకరించిన ఆ పార్టీకి మానసిక బలం చేకూరుతుందని, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ ప్రభావం నామమాత్రంగాఉన్నా వచ్చేలోక్‌సభ ఎన్నికల్లోదక్షిణాదిలో ఆశించిన మేరకు అధికసీట్లు పొందడానికి అవకాశం ఉంటుందని బిజెపి అధిష్టానం భావిస్తోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉండాలని 'డబుల్ ఇంజిన్' నినాదాన్ని బిజెపి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తోంది.అయితే రాష్ట్రంలో బిజెపి అనేక ఒడిదుడుకులతో పలు సవాళ్లను ఎదుర్కొంటుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 224 స్థానాలకుగాను బిజెపి 104 స్థానాలతో అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. అవసరమైన మెజార్టీని పొందలేకపోయింది. అధికార కాంగ్రెస్ 80స్థానాలకే పరిమితం కాగా 37స్థానాలు సాధించిన జెడిఎస్ కీలక పాత్ర పోషించింది. యడుయూరప్ప నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి బల నిరూపణలో విఫలమై వారం రోజుల్లో ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. జెడిఎస్‌కు తక్కువ స్థానాలున్నా ఆపార్టీ నేత కుమారస్వామికి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చి కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో ప్రధాన భూమికను పోషించింది. అనతికాలంలోనే సంకీర్ణ ప్రభుత్వంలో అసమ్మతి ఏర్పడటంతో నాటకీయ పరిణామాల మధ్య కుమారస్వామి ప్రభుత్వం 14నెలల్లోనే కుప్పకూలింది. అత్యధిక స్థానాలున్నా అధికారానికి దూరంగా ఉన్న బిజెపి అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలోని అసమ్మతి ఎమ్మెల్యేలు రాజీనామాచేసి బిజెపిలో చేరడంతోవచ్చిన 15స్థానాల ఉప ఎన్నికలలో బిజెపి 12గెలిచి సంపూర్ణ మెజార్టీని సాధించింది. యడుయూరప్ప రెండోసారి సిఎం పగ్గాలు చేపట్టిన రెండు సంవత్సరాల అనంతరం ప్రభుత్వంపై పలు అవినీతి ఆరోపణలు రావడం, కొవిడ్ సమయంలో ప్రభుత్వం స్పందించిన తీరుపై పలువిమర్శలు రావడంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేశారు. 15వఅసెంబ్లీలో ముచ్చటగా మూడోసారి బిజెపి సరికొత్త ప్రభుత్వం బసవరాజు బొమ్మై నేతృత్వంలో ఏర్పాటు అయింది. రెండు సంవత్సరాల్లో సాధారణ ఎన్నికలున్న దశలో ముఖ్యమంత్రి మార్పు ఆ పార్టీకి మేలు చేకూరుస్తుందో లేదో ముఖ్యమంత్రులను మార్చే పార్టీగా నష్టం చేకూరుతుందో అనే ఆందోళన ఆ పార్టీ వర్గాల్లో నెలకొంది. బొమ్మైప్రభుత్వం ఏర్పాటై 15 నెలలు గడిచినా నిలదొక్కలేపోయింది. బలమైన నేత యడుయూరప్ప స్థానంలో ఆయన అధికారం చేపట్టడంతో ఆ వర్గం సహాయసహకారాలు పూర్తిస్థాయిలో అందడం లేదు. దీనికితోడు పార్టీలో ఐక్యత కొరవడింది. బిజెపికి వెన్నుదన్నుగా నిలిచే సంఘ్ పరివార్‌తో బొమ్మైకి సత్సంబంధాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇటీవల జరిగిన పార్టీ యువనేత హత్య, దేశవ్యాప్తంగా సంచలనం రేపిన హిజాబ్ ఘటనలతో రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయనే అసంతృప్తి ప్రజల్లో నెలకొంది. రాష్ట్రంలో అవినీతిపై పెద్దఎత్తున దుమారం రేగడంతో బిజెపిప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. ప్రధానంగా పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ల నియామకాల్లో ప్రభుత్వంపై పలు ఆరోపణలు వచ్చాయి. బిజెపి నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ టెండర్లలో 40 శాతం కమిషన్ల కోసం వేధిస్తున్నారని ఇటీవల కర్ణాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆరోపించింది. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్తుంది. ఆపార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్ర కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. దీనికితోడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన రాష్ట్రానికి చెందిన సీనియర్‌నేత మల్లికార్జున్ ఖర్గే కర్ణాటకలో పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఒక్కలిగుల సామాజిక వర్గంలో గట్టిపట్టున్న జెడిఎస్ పార్టీతో కూడా సిఎం బొమ్మైకి పలు సవాళ్లు ఎదురవుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపుతో బిజెపిలో అంతర్గత రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి. పార్టీలో ఇప్పటికే ఉన్న గ్రూపులకు అసంతృప్తులు, అసమ్మతి తోడయితే పార్టీ పెద్దల తల బొప్పికట్టడం ఖాయం.గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ నిరాకరించిన బిజెపి అధిష్టానం కర్ణాటకలో కూడా ఇదే ఫార్ములాను పాటించాలని కర్ణాటక రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు లేహర్ సింగ్ సోరియా ఇప్పటికే డిమాండ్ చేశారు. సీనియర్ల స్థానంలో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. రానురాను పార్టీ టికెట్లపై మరింత దుమారం రేగి పార్టీకి నష్టం కలిగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాబోయే ఎన్నికల్లో గట్టెక్కడంతో అంత తేలిక కాదని గుర్తించిన బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక వర్గాలను ఆకర్షించడానికి కృషి చేస్తుంది. వివిధవర్గాలను కూడగట్టుకునేందుకు సోషల్ ఇంజినీరింగ్‌తోపాటు పలు సంక్షేమ అభివృద్ధి వరాలను గుప్పిస్తోంది. వివిధ సామాజిక వర్గాలకు దగ్గరయ్యేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జనసంకల్ప యాత్రను చేపట్టింది. రాష్ట్ర కేబినెట్ ఎస్సీలకు రెండు శాతం,ఎస్టీలకు నాలుగుశాతం రిజర్వేషన్లు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది.అంతేకాక ఓబిసి,ఎస్టీ, ఎస్సీ, మహిళా, యువత, రైతులు, మైనార్టీ, చేనేత వర్గాలతో సమావేశాల నిర్వహణకు రాష్ట్రస్థాయిలో ఎనిమిది కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రధానంగా కాంగ్రెస్‌కు వెనుదన్నుగా ఉంటున్న ఓబిసి,ఎస్సీ,ఎస్టీలపై బిజెపి ప్రత్యేక దృష్టిసారించింది. అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించిన బిజెపి, దీనిపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో లాభం పొందాలని ఆ అంశాన్నిప్రజల్లో విస్తృతంగా ప్రచారంచేస్తోంది. రాష్ట్రంలో బలంగా ఉన్న విభిన్న సామాజిక వర్గాలైన లింగాయత్‌లను, ఒక్కలిగులను ఆకట్టుకునేందుకు బిజెపి వ్యూహాత్మకంగా అడుగులేస్తోంది. రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకూ లింగాయత్‌లు బిజెపి వెన్నుదన్నుగా ఉంటుండగా, ఒక్కలిగులు మాత్రం ఆ పార్టీకి చేరువవడం లేదు. ఒక్కలిగులైన జెడిఎస్ నేత కుమారస్వామి, కాంగ్రెస్ నేత డికె. శివకుమార్‌లకు పోటీగా అదే వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి డా.అశ్వథ్ నారాయణ ఆ వర్గాన్ని బిజెపికి చేరువ చేసేందుకు యత్నిస్తున్నారు. వచ్చేఎన్నికల్లో లింగాయత్‌ల మద్దతు తిరిగి లభిస్తుందని భావిస్తున్న బిజెపి ఒక్కలిగులను కూడా ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. సిలికాన్ నగరమైన బెంగళూరులోని 28 అసెంబ్లీ నియోజకవర్గాలపై బిజెపి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ఇక్కడ జరిగిన అభివృద్ధి ప్రచార అంశంగా ఎన్నికల్లో వెళ్లడానికి ఆ పార్టీ ప్రణాళికలు రూపొందించింది. గతంలో ప్రధానమంత్రి సబర్బన్ రైలుప్రాజెక్టుతోపాటు పలుఅభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించారు. చెన్నై-బెంగళూరు మధ్యదక్షిణ భారతదేశ తొలి వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభించారు.ఈఅభివృద్ధి పనులతో బెంగళూరు వాసులు బిజెపిని చేరదీస్తారని ఆపార్టీ ఆశావహదృక్పథంతోఉంది. ●

# సంబేపల్లి హైస్కూల్‌కు 9 ఉపాధ్యాయ పోస్టులు మంజూరు

సంబేపల్లి.డిసెంబర్ 20 ప్రభాతవార్త






పాఠశాలలో ఉన్న విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన రి అపోర్స్ మెంట్‌లో భాగంగా సంబేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు 9 పోస్టులు మంజూరయ్యాయి. మంజూరైన పోస్టులలో తెలుగు, హింది, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, బయాలజీ, సోషియల్, ఫిజికల్ డైరెక్టర్ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రస్తుతం పాఠశాలలో 15 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తుండగా కొత్తగా మరొక 9 పోస్టులు రావడంతో వీరి సంఖ్య 24కు చేరింది. 2018లో ప్రధానోపాధ్యాయులుగా మడితాటి నరసింహారెడ్డి బాధ్యతలు చేపట్టిననాటికి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 137 ఉండగా కేవలం 4 సంవత్సరాల వ్యవధిలో ప్రస్తుతం 580 మంది విద్యార్థులు పాఠశాలలో ఉన్నారు. మెరుగైన విద్యకోసం మరియు ఉపాధి కోసం వైద్యం కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ప్రజలు రావడం సహజం అయితే ఇందుకు బిన్నంగా నాణ్యమైన విద్యకోసం రాయచోటి పట్టణ ప్రాంతం నుంచి దాదాపు 200 మంది విద్యార్థులు సంబేపల్లి ఉన్నత పాఠశాలకు రావడం విశేషం. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టి కృషితోనే అంకిత భావంతో పనిచేయడం వల్లే ఉత్తమ ఫలితాలకు ఈ పాఠశాల వేదికైంది. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో ఈ పాఠశాలకు చెందిన రెడ్డినిఖితా రెడ్డి 584 మార్కులు సాధించింది. పచ్చని చెట్లతో కళకళలాడే ఈ పాఠశాల గ్రీన్ స్కూల్ జాతీయ అవార్డుకు ఎంపికకాగా ప్రధానోపాధ్యాయులు అతని ఉపాధ్యాయ బృందం ఈ అవార్డును డిల్లీలో స్వీకరించారు. పాఠశాలలో చేపట్టిన పరిశుభ్రత చర్యలు వలన స్వచ్ఛవిద్యాలయ రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని ఈ సంవత్సరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులు మీదుగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి విజయవాడలో అందుకోవడం జరిగింది. నాడు నేడు ఫేజ్-1 ద్వారా గత సంవత్సరం 1కోటి 13లక్షలు, ఫేజ్-2 ద్వారా 1కోటి 32 లక్షలతో 11 అదనపు గదులు వివిధ రకాల పనులు చేపట్టడం జరిగింది. అంతేగాక పాఠశాల పూర్వపు విద్యార్థులు దాతలు తల్లిదండ్రులు భాగస్వామ్యంతో ఇంకా పాఠశాలకు అవసరమయిన సదుపాయాలు కల్పించుకోవడం జరిగింది. ఎన్ఎమ్ఎమ్ఎస్, వివిఎం, చెకుముఖి, కౌషల్, వంటి టాలెంట్ పరీక్షలకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్దలతో శిక్షణ ఇవ్వడం విద్యార్థులకు సంబందించిన అన్ని అంశాలపై నిత్యం వారి తల్లిదండ్రులతో సంబాషించడం పలు సూచనలు చెప్పడం వలన తల్లిద ం్రులకు ఉపాధ్యాయులుపై నమ్మకం కలిగింది. దాని వల్ల విద్యార్తులు సంఖ్య పెరగడం కాని, ఉత్తమఫలితాలు పరంగా కాని అగ్రస్థానంలో ఉన్నామని ఈ సందర ్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.

## ప్రాక్షనల్ ఐపివి వ్యాక్సిన్‌పై వర్క్‌షాప్

రాయచోటి అర్బన్.డిసెంబర్ 20 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ప్రాక్షనల్ ఐపివి వ్యాక్సిన్ గురించి స్థానిక ఎన్‌జివో హోంలో మంగళవారం అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎన్.కొండయ్య ఆద్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించడం జరిగింది. టైఫ్-2 పోలియో వైరస్‌ను నియంత్రించడానికి జనవరి 1వ తేదీ నుంచి ఐపివి వ్యాక్సిన్ ప్రస్తుతం ఇస్తున్న రెండు డోస్‌లకు అదనంగా బూస్టర్ డోస్‌ను 9నెలలు నిండిన పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌తో పాటు ఇవ్వనున్నారు. దానికి గురించి సంసిద్ధత మరియు ప్రణాళికలను గురించి వైద్యాధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ మరియు సర్వేలెన్స్ మెడికల్ ఆఫీసర్ డా.జి.భవాని వైద్యాధికారులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యాధి నిరోదక టీకాల అధికారిణి ఉషశ్రీ మాట్లాడుతు వ్యాక్సిన్‌లు సకాలంలో ఇవ్వడం వల్ల పిల్లలకు ప్రాణాంతక వ్యాధులనుంచి రక్షణ కలి ్పంచవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వోలు డా.మధుసూధన్‌రెడ్డి, డాక్టర్ శేఖర్, ప్రోగ్రామ్ అధికారులు డా.రియాజ్‌బేగ్, డా.శేషగిరి బాబు, డా.విష్ణు, జిల్లాలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్ వద్ద వివాహిత ధర్నా

నందలూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త




నందలూరు మండలం నాగిరెడ్డి పల్లె మేజర్ పంచాయతిలోని నారాయణరాజుపేటకు చెందిన ఉమామహేశ్వరి, జయకృష్ణలకు 4 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగింది. పెళ్లి అయిన మొదటల్లో అన్యోన్యంగా ఉన్న దంపతులు 3 ఏళ్లుగా భార్యపై అనుమానంతో భర్త వేధింపులు చేయడం, పుట్టింటికి పంపకుండా వేధింపులకు గురిచేస్తున్నారని రాయచోటిలో సోమవారం ఫిర్యాదు చేయడం జరిగిందని, కాని దిశ పోలీసులు పట్టించుకోలేదని తనకు ప్రాణహాని ఉందని న్యాయం చేయాలంటూ నందలూరు పోలీసుస్టేషన్ వద్ద మంగళవారం సాయంత్రం 7 గంటల నుంచి ధర్నాకు దిగింది. విషయం తెలుసుకొన్న నందలూరు ఎస్ఐ మైనుద్దీన్ బాధితురాలిని పిలిచి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా జగనన్న పచ్చతోరణం కార్యక్రమం

రామాపురం.డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాయి కాన్సెప్ట్ స్కూల్ నందు జగనన్న పచ్చతోరణం కార్యక్రమం పాఠశాల సిబ్బంది విద్యార్థినివిద్యార్థులు, మున్సిపల్ చైర్మన్ ఎస్.ఫయాజ్ ఆద్వర్యంలో పాఠశాల ఆవరణంలో 200 మొక్కలను నాటడం జరిగింది. తదుపరి శ్రీమతి టి.నాగేశ్వరి మాట్లాడుతూ పర్యావరణం మొక్కల ఆవశ్యకత గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ త్యాగరాజన్ మాట్లాడుతు ప్రకృతిలో మొక్కల పాత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు కరీముల్లా, రెడ్డెప్ప, క్రిష్ణప్రసాద్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమే

వేంపల్లె, డిసెంబరు 20, ప్రభాతవార్త :



సమాంలో స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసాలు తగ్గి ఒకరినొకరు సమానంగా చూసుకోవడానికి విద్య ఎంతో అవసరమని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం డైరెక్టరు లేవాకు విజయ్‌క్రిష్ణారెడ్డి అన్నారు. వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ కన్వీనరు డాక్టర్ నాగలక్ష్మిదేవి నిర్వహించిన జండర్ ఈక్వాలిటీ కార్యక్రమంపై ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో శాస్త్రీయ విజ్ఞానంలో మానవులు ఎంతో ప్రగతిని సాధించినప్పటికీ స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసాన్ని మాట్లాడుకోవడం అనాగరికం అన్నారు. మానవజాతి సంరక్షణలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమని, ఒకరినొకరు సమానంగా గౌరవించులేనప్పుడు నాగరిక సమాజం తలదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాగలక్ష్మిదేవి ప్రసంగిస్తూ సమాంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమని, జీవకోటి ప్రపంచంలో మానవ జాతి చాలా ప్రత్యేకమైందన్నారు. అలాంటి వారే వివక్షతను చూపించడం అనాగరికమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్‌ను నమ్మి ఓటు వేసినందుకే ప్రజలకు ఇదేం కర్మ

కడప వైద్య విభాగం, డిసెంబరు 20, ప్రభాతవార్త:



కడప నగరంలోని 44వ డివిజన్ కాగితాలపెంటలో మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెదేపా నాయకులు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెదేపా పోలిట్ బ్యూరో మెంబర్ శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీఎస్ అమీర్‌బాబు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, తెదేపా నగర అద్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని అనంతరం రచ్చబండలో తెదేపా చేసిన విధానాలను మహిళలకు వివరిస్తూ జగన్‌ను నమ్మి ఓటు వేసినందుకే రాష్ట్రానికి ఇదేం కర్మ అన్నట్లు ఉందని తెలిపారు. ఉద్యోగులను, ప్రజలను, సామాన్యులను అన్ని రకాల వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఖాజాపీర్, తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర నాయకులు సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, నాసర్ అలీ, ఎంపీ సరేష్, రాజశేఖర్, నభీకోట శ్రీనివాసులు, జియాఉద్దీన్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, మహ్మద్ అలీ, బుఖారి, మునిరాఘవ, ప్రేమ్‌కుమార్, షేక్‌ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రియ విద్యాలయానికి 10.15 ఎకరాల స్థలం కేటాయించిన కలెక్టర్ గిరీషా

### హర్షం వ్యక్తం చేసిన బిజెపి రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయిలోకేష్

రాజంపేట అర్బన్, డిసెంబరు 20 ప్రభాతవార్త



గత ఏడేళ్లుగా స్థలం కోసం నిరీక్షిస్తున్న రాజంపేట కేంద్రియ విద్యాలయానికి ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ గిరీషా స్పందించి జాతీయ రహదారి పక్కనే స్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. స్వయంగా కలెక్టర్ స్థలాన్ని పరిశీలించి వెంటనే కేంద్రియ విద్యాలయానికి కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చారు. వెంటనే రాజంపేట తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి కేంద్రియ విద్యాలయానికి స్థలాన్ని అప్పగిస్తూ సర్టిఫికెట్‌ను కూడ జారీ చేశారు. కేంద్రియ విద్యాలయం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయిన వెంటనే స్పందించి స్థలం కేటాయించడంపై రాజంపేట బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సాయిలోకేష్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రియ విద్యాలయ భవనాల నిర్మాణానికి కృషి చేసిన సాయిలోకేష్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా సాయిలోకేష్ మాట్లాడుతూ కలెక్టర్ సత్వరం స్పందించడం సంతోషంగా ఉందన్నారు. జనవరిలో కేంద్రియ విద్యాలయం నిర్మాణం పనులకు కేంద్ర మంత్రి ప్రారంభిస్తారని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కాగా కేంద్రియ విద్యాలయం స్థలం కేటాయింపు సమస్య 2015 నుంచి కొనసాగుతుంది. మండలంలోని మిట్టమీదపల్లె గ్రామ పొలంలో సర్వే నంబరు 1202, 1203లో 15 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కేంద్రియ విద్యాలయానికి స్థలాన్ని కూడ స్వాధీనం చేశారు. అయితే నిర్మాణ పనులు చేపట్టలేదు. నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు. ఇంతలోపే ఇదే సర్వేనంబరులో జగనన్న లేఅవుట్‌ను రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని ప్రజలకు మంజూరు చేసేందుకు ఎంపిక చేశారు. దీంతో కేంద్రియ విద్యాలయానికి స్థలం కరువైంది. ఈ సందర్భంలో కలెక్టర్ స్పందించి గతంలో రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని ప్రజలకు ఎపి టిడ్కో ద్వారా ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు కేటాయించిన సర్వేనంబరు 1274-4. 1274-5లోని 10.15 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. జాతీయ రహదారి పక్కనే యర్రబల్లె గ్రామంలోని నిర్మిత కేంద్రం సమీపంలోనే ఈ స్థలం ఉంది. కడప - చెన్నై జాతీయ రహదారికి పక్కనే ఉండడంతో ఈ స్థలాన్ని కలెక్టర్ ఖరారు చేశారు.

## దళితులకు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు


ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి జన్మదిన సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో అమ్మానాన్న మదర్ తెరిసా వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేశారు. అలాగే మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ గోస మనోహర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ దళితులను రాజకీయ అరగ్రేటంలో ముందుంచే నాయకుడు మన ఎమ్మెల్యే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి విజ్ఞానమేలలో ప్రతిభ కనపర్చిన హన్సిక

పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 20 ప్రభాతవార్త



పిటిఎం మండలం లోని కందుకూరు గ్రామపంచాయతీ లోని స్థానిక ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదివే బి హన్సిక అనే విద్యార్థిని పిటిఎం మండల స్థాయి లో జరిగిన విజ్ఞాన మేళాలో రీ సైక్లింగ్. ఆఫ్ ప్లాస్టిక్స్. (ఈ సి ఓ వెర్మిల్డ్ ) తో ప్రోత్సహించిన శ్రీపతి మాస్టర్ కు హన్సిక కృతజ్ఞతలను తెలిపింది.. మండల స్థాయి విజ్ఞానమేల కు మంచి ప్రతిభను కనపరిచి ప్రధమ బహుమతి గెలుచుకున్నందున హన్సిక కు త్వరలో జరుగు పో జిల్లాస్థాయి విజ్ఞానమేలకు ఎన్నికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ బుడ్డా బాబు. ప్రధాన ఉపాధ్యాయులు మల్లయ్య. ఉపాధ్యాయుల బృందం. విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



పట్టణంలో పొట్టిపాడు రోడ్లో గల ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహం నం దు మంగళవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ వినయ్ కు మార్ 36 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేసారు. అవసరమైన వారికి మందులు ఇచ్చి అలాగే అమ్మాయిలు ఆరోగ్యము పట్ల జాగ్రత్తలను అవగాహన కల్పించారు. ల్యాబ్ టెక్నిషియన్ సుధాకర్, హెల్త్ సెక్రటరి గృహలక్ష్మి బాలికలకు ఎత్తు, బరువు తదితర పరీక్షలు చేసారు. అలాగే పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. కమ్యూ నిటి ఆర్గనైజర్ సుబ్బారెడ్డి పిసిపిఎన్డిటి యాక్ట్ పై 94 ష్తి అవగాహన కల్పిస్తు లింగనిర్ధారణ చట్టరీత్యానేరమన్నారు. కూతురంటే కాదు భారం - కుటుంబానికి దేవుడిచ్చిన వరం అన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణయ్య, హస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యవతి ఫార్మసిస్ట దినేష్, కోసలన తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో స్మశాన వాటికకు రహదారి సౌకర్యం : సర్పంచ్ సుబ్బిరెడ్డి

పెద్దతిప్ప సముద్రం, డిసెంబరు 20, ప్రభాతవార్త:



పిటిఎం మండలానికి చెందిన బూర్లపల్లి గ్రామపంచాయతీలోని సొన్ను వారి పల్లి గ్రామంలోని స్మశానానికి రహదారి మార్గం లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చొరవతో రోడ్డు సౌకర్యం కలిగిందని బూర్లపల్లి సర్పంచ్ బుచ్చి గారి సుబ్బిరెడ్డి తెలిపారు. సొన్ను వారి పల్లి గ్రామస్తులు స్థానికంగా స్మశానానికి వెళ్లడానికి రోడ్డు లేక సమస్యతో ఇబ్బందులకు గురి అయ్యేవారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై స్పందించే విధంగా సీఎం చర్యలు చేపట్టారని ఇటీవలే బూర్లపల్లి పంచాయతీలోని సోను వారి పల్లి లో ఇటీవల తంబళ్లపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తో గ్రామ ప్రజలు కలిసి స్మశాన వాటికకు రహదారి సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి స్మశానానికి రహదారి ఏర్పాటు చేయాలని బూర్లపల్లి సర్పంచ్ సుబ్బిరెడ్డికి ఆదేశించడంతో మంగళవారం రోజున స్మశాన వాటిక స్థలాన్ని రోడ్డు మార్గాన్ని సుబ్బిరెడ్డి సర్పంచ్.ఎంపిటీసీ వై.నాగార్జున రెడ్డి. సచివాలయ సెక్రెటరీ మహబూబ్ బాషా. స్థానిక వైసీపీ నాయకులు కలిసి పరిశీలించినా అనంతరం రోడ్డు పనులు ముమ్మరం చేసేందుకు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ సుబ్బిరెడ్డి తెలిపారు.

## గుట్కాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

### ఎస్సై వెంకటశివకుమార్

గాలివీడు.డిసెంబర్ 20 ప్రభాతవార్త



గుట్కాలు విక్రయిస్తే చర్యలు తప్పవని గాలివీడు ఎస్ఐ వెంకటశివకుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో బస్టాండ్, హైస్కూల్, గేటు ప్రాంతాల్లోని ప్రధాన రహదారులపై గల దుకాణాలలో తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాల పరిసర ప్రాంతాలలో ఉన్న చిల్లర కొట్లు, దుకాణాల వద్ద గుట్కా, హాన్స్ వంటి ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించరాదని దుకాణాదారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు హెడ్ కానిస్టేబుల్ రఘు, కానిస్టేబుల్ మోహన్‌లు పాల్గొన్నారు.

## చర్మ వైద్య డాక్టర్‌గా బాబు రాజేంద్రప్రసాద్ నియామకం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చర్మవైద్య నిపునిడిగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. మంగళవారం ఆయన ఆసుపత్రిలో బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆయన సివిల్ సర్జన్ స్పెషలిస్టుగా పదోన్నతి పొంది మదనపల్లెకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ హరికుమార్ పలమనేరు ఆసుపత్రికి బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ చర్మ సంబంధిత సమస్యలు ఉన్నవారు ఆసుపత్రికి వచ్చి చికిత్సలు చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## 25న బంజారా సర్వసభ్య సమావేశం

కడప కార్పొరేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:



ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 25వ తేదీన కడప నగరంలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో జరుగుతుందని కడప జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డా.వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో కూడా పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన సభ్యులను ఎన్నుకుంటామని వెల్లడించారు. డా.డీటీ నాయక్, విశ్రాంతి అడిషనల్ డీజీపీ జగన్నాథ్‌రావు, విశ్రాంత ఐజీ పీఎస్ చిన్న రాముడు, ఇతర అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. 25న జరిగే సర్వసభ్య సమావేశానికి ఏపీ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సభ్యులు, బంజారాలు హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డా.శివానాయక్, వెంకట స్వామి నాయక్, రమేష్ నాయక్, నాగేశ్వర్ నాయక్, కృష్ణ నాయక్, సీవీ రమణ, కుళాయప్ప పాల్గొన్నారు.

## నేడు స్టూడెంట్స్ ఫెస్ట్

కడప కార్పొరేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:




నేడు కడప సీఎస్ఐ స్కూలు ఆవరణలో సాయంత్రం స్టూడెంట్స్ ఫెస్ట్-22 జరుగుతుందని బెయేర్సెబా ప్రేయర్ హౌస్ పాస్టర్ ఆనందరాజు పేర్కొన్నారు. మంగళవారం కడప బెయేర్షెబా చర్చీలో విలేకరులతో ఆయన మాట్లాడారు. యువత అభ్యున్నతిని ఆకాంక్షిస్తూ ప్రతి ఏడాది స్టూడెంట్స్ ఫెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రొఫెసర్ ప్రసాదరావు అతిథిగా పాల్గొంటారని కూడా పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో, క్రమశిక్షణతో విద్యను ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, ప్రసాదరావు, డేవిడ్, కాంతయ్య,ఏలియాస్ పాల్గొన్నారు.

## జూదర్లు అరెస్టు నగదు స్వాధీనం

రాజుపాళెం,డివంబరు20,ప్రభాతవార్త.

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలోని గ్రామ శివార్లలోని కంపచెట్ల మద్య మంగళవారం మంగతై జూదం ఆడుతున్న ముగ్గురు జూదర్లను యస్ఐ రాజగోపాల తన సిబ్బందితో కలిసి అరెస్టు చేసి వారి వద్దనుండి రూ.2100లు నగదును స్వాధీనం చేసుకొని కేసును నమోదు చేశారు.

## ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

పులివెందుల రూరల్, డిసెంబరు 20, ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందస్తు పుట్టిన రోజు వేడుకలను మంగవారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, వైస్‌చైర్మన్ హఫీజుల్లా ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, సివిల్‌సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, సిబ్బంది, పాల్గొన్నారు.


## ఆర్‌బికె కేంద్రాల ఆకస్మిక తనిఖీ

చిట్వేలి, డిసెంబరు 20 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలోని రైతుభరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మంగళవారం చిట్వేలి 2, సి.కందులవారిపల్లె ఆర్‌బికె కేంద్రాలను సందర్శించి ఈక్రాప్ బుకింగ్, రైతుభరోసా, పిఎం కిసాన్ తదితర లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. ఆర్‌బికెలలో ఎరువుల లభ్యత గురించి అడిగి తెలుసుకొన్నారు. ఆర్‌బికె సేవలు బాగున్నాయని మరింతగా రైతులకు సేవలు అందించాలని అంబికె సిబ్బదికి తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎడి ఎ కవిత, మండల వ్యవసాయ అధికారి శ్రీకర్, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనంద సాయిబాబా ప్రథమ వార్షికోత్సవం

కడప వైద్య విభాగం, డిసెంబరు 20, ప్రభాతవార్త:



కడప నగరం రామాంజనేయపురం వద్ద ఉన్న ఆనంద సాయిబాబా మందిరంలో సోమవారం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం జరిగింది. భక్తుల సమక్షంలో ఘనంగా ఉదయం కాగడ హారతి, సుప్రభాత సేవ, అభిషేకం, సాయంత్రం చందనోత్సవం కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అన్నదానం జరిగింది. 500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గురువారం సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేస్తామని ఆలయ నిర్వాహకులు శ్రీనివాసులు తెలిపారు.

## చంద్రశేఖర్‌రెడ్డికి న్యాయం చేయాలి

కడప వైద్య విభాగం, డిసెంబరు 20, ప్రభాతవార్త:



కడప అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌రెడ్డిని కక్షపూరితంగా సస్పెండ్ చేయడమేనని అది సరైంది కాదని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నంసింహులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక అవినీతి ఆరోపణలు కలిగి బిల్లులు తానే స్వయంగా చేసుకున్నారని అప్పటి సీనియర్ అసిస్టెంట్ రిటైడ్ శివప్రసాద్‌తో బలవంతంగా బిల్లులు మీద సంతకం చేయించారని ఆరోపణలు ఉన్నాయని ఆమెను ప్రశ్నించారు. జులై, ఆగస్టు, సెప్టెంబరు బిల్లులు చేసినప్పటికీ కేవలం అక్టోబరు నెల జీతభత్యాలు డైట్ బిల్లులు చేయలేదని ఇచ్చిన మెమోకు డైట్ బిల్లులు చేయలేదని ఇచ్చిన మెమోకు వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. పోరుమామిళ్ల ఐసీడీఎస్ ప్రాజెక్టులో పని చేస్తున్న అన్నపూర్ణను డిప్యూటేషన్ మీద ఇక్కడికి వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టి బాధితుడైన చంద్రశేఖర్‌రెడ్డికి త్వరగా పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయాలని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కడప ఏడురోడ్లు, డిసెంబరు 20, ప్రభాతవార్త:



వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని చిన్నచౌకు ఎస్సై రోషన్ తెలిపారు. మంగళవారం ఉదయం రాయల్ రషీద్ సేవా సంస్థ ముద్రించిన ట్రాఫిక్ నిబంధనల కరపత్రాలను చిన్నచౌకు ఎస్సై రోషన్ ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు రెవ డా.మల్లెల విజయభాస్కర్ చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలలో యువత ఎక్కువగా మోటటారు బైక్‌లను నడిపినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని అతి వేగం ప్రాణానికి ముప్పని, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని అలా నడిపినచో నేరమని వారన్నారు. వాహనాలు నడిపేవారు నిదానమే ప్రధానమని మన జీవితం మనకు ముఖ్యమని గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి 6గురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:



కార్డ్ నెస్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు నిర్వహించిన క్యాంపస్ స్పెషల్ డ్రైవ్ వైయస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ ప్రొద్దుటూరులో నిర్వహించారు. ఇందులో అన్ని విభాగాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొన్నారు. ఇందులో ఆరుగురు విద్యార్థినీ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు వివరములు:- ఎస్ఎల్ వెంకట సుబ్బరాజు, సి. అఖిల్, ఎం సుజన, సిహెచ్ సింధు, ధరణీకుమార్ -డ్డి, మరియు నరసింహస్వామి. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సి నాగరాజు, మరియు ప్లేస్మెంట్ సెల్ అధికారి ఎన్ హరి నాధరెడ్డి వారిని అభినందించారు.

## అన్ని కోర్సులను మాతృభాషలోనే అందించాలి

### తెలుగు భాష పరిరక్షణ సంఘం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:

డిగ్రీ నుంచి ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి కోర్సులను మాతృభాషలోనే చదివేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి , గౌరవాధ్యక్షులు డాక్టర్ గజ్జల వేమనారాయణ రెడ్డి , ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యంలు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బిఏ, బీకాం , బీ ఎస్సీ కోర్సులను మాతృభాషలో చేసేందుకు వచ్చే ఏడాది నుండి వీలు కల్పి స్తున్నట్లు యుజిసి చైర్మన్ జగదీష్ కుమార్ చేసిన ప్రకటనను ఆయన స్వాగతిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో డిగ్రీ కోర్సులు ఇదివరకే తెలుగు మాధ్యమంలో ఉండేవని అయితే ఇటీవలి కాలంలో పలు విశ్వవిద్యాలయాలు వాటిని ఆంగ్లం మాధ్యమంలోకి మార్చాయన్నారు. రాష్ట్రంలో మునుపూ తెలుగు మాధ్యమ పుస్తకాలే ఉన్నందున తర్జుమా చేసే ప్రయాస లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలోని డిగ్రీ కళాశాలలో అన్ని కోర్సులను తెలుగులోనే అభ్యసించేలా యూజీసీ ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులు మాతృభాషలో కోర్సులను చదవడం వల్ల విషయపరిజ్ఞానం సులువుగా అర్థమవడంతోపాటు సంబంధిత కోర్సుల్లో వారు నైపుణ్యాలు సాధిస్తారని చెప్పారు. తెలుగు మాధ్యమం కేవలం డిగ్రీ కోర్సులకు మాత్రమే కాకుండా ఇంజనీరింగ్ , మెడిసిన్, మేనేజ్ మెంట్ వంటి కోర్సుల్లో కూడా ప్రవేశపెట్టడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు .మాతృ భాష మాధ్యమంలో చదివే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలన్నారు .కేంద్ర ప్రభుత్వం కేవలం మాటలు చెప్పడం కాకుండా ఖచ్చితంగా అమలు చేసేలా విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయాలన్నారు.

## నారాయణమ్మకు నివాళులర్పించిన రమేష్‌కుమార్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి

రామాపురం.డిసెంబర్ 20 ప్రభాతవార్త



రామాపురం మండల కేంద్రమైన రామాపురంలో అయోధ్యపురం పట్టాభిరెడ్డి తల్లి నారాయణమ్మ అనారోగ్యంతో మరణించింది. మంగళవారం రాయచోటి నియోజకవర్గ టీడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుదు ఆర్.శ్రీనివాసులు రెడ్డి బౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వీరి వెంట మండల మాజీ బీజేపి నాయకుడు రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రమేష్‌రెడ్డి, టీడిపి నాయకులు నాగేందర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మదన, చాంద్‌బాష, జంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్వాధీనం కేసు నమోదు -ఎస్ఐ రామక్రిష్ణ

టి.సుండుపల్లి.డిసెంబర్ 20 ప్రభాతవార్త



అక్రమంగా నాటుసారా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి రాయవరంకు చెందిన ఆయూబ్ అనే అతన్ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి పది లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకున్నామని అలాగే మరొక కేసులో బైరవగుట్ట సమీపంలోని పొలాలలో పేకాటాడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 2100 రూపాయలు స్వాదీనం చేసుకున్నామన్నారు. వీరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు.

# దేవుడు కొన్ని వరాలే ఇస్తాడు! జగనన్న అన్నీ అందిస్తాడు

## సిఎం జన్మదిన సంబరాల వారోత్సవాల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి



రాజీవ్‌నగర్‌లోని జగనన్న నవరత్నాలగుడివద్ద మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే తదితరులు

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త:** దేవుడు కొన్ని వరాలే ఇస్తాడు. అయితే మన యువ ముఖ్యమంత్రి జగనన్న కొరిన,కోరని వరాలిస్తాడని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శాసనసభ్యుడు వారోత్సవాలను నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం జగనన్న కాలనీలోని నవరత్నాల ఆలయం వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా 1008 చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.'ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను లక్షధికారులుగా ఆడపడచులను ఆర్థిక మహారాణులుగా చేయాలనే లక్ష్యంతో ప్రతి ఇంటికి రూ.5 నుంచి 10లక్షలు ఆర్థిక సహాయాన్ని సరాసరి ఖాతాల్లో వేస్తూ దళారి వ్యవస్థకు చెక్ పెట్టారన్నారు.అలాంటి నాయకుడు దేవుడు కాదా? అని ప్రశ్నించారు. మనం నిత్యం పూజిస్తున్న రాముడు, షిరిడి సాయిబాబు, పుట్టపర్తి సాయిబాబాలు మనుషులే. వారు అందించిన సేవలతో వారు దేవుళ్ళుగా మారారు. నేడు ముఖ్యంమత్రి జగన్మోన్‌రెడ్డి ప్రతి ఇంటిని ఆర్థికంగా పటిష్టం చేయటానికి చేస్తున్న కృషి గమనిస్తే ప్రతి ఇంటిలోనూ జగనన్న ఫోటోను ఏర్పాటు చేసి పూజించాలని పిలుపు నిచ్చారు. మూడేళ్ళలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత చేపట్టిన ప్రగతిని 30 సంవత్సరాల్లో శ్రీకాళహస్తిని పరిపాలించిన వారు చేయని ఎన్నో సామాజిక కార్యక్రమాల్ని మూడేళ్ళలో నిర్వహించినట్లు ముద్రించిన బుక్‌ను ఇంటింటికి పంపిణి చేసారు. ప్రతి ఇంటికి 5 నుంచి 10 రకాల పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నారని ప్రజలు ఎంతో సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు.సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయని మళ్ళీ ఎన్నికల్లో జగనన్నకు పట్టం కట్టడానికి జనం సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో కనబడే నాయకులకు మరోసారి బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని వివరించారు. సేవలే లక్ష్యంగా . . . జగనన్న సారథ్యంలో మూడేళ్ళ నుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టామన్నారు. పేదల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కరోనా కాలంలో దేశానికే ఆదర్శనంగా తాను పేదలకు సేవలందించామన్నారు. తమకు రెండు సార్లు కరోపాపాజిటివ్‌సోకినా లెక్క చేయక పేదలకు సేవలందించామన్నారు. ఇప్పటి వరకు నియోజక వర్గంలో సుమారు 2వేల మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందించామన్నారు.అంతేకాక ఇక్కడ 20వేల ఎకరాలు పరిశ్రమలకు అందించి పారిశ్రామిక హబ్‌గా తీర్చి దిద్ది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేయటానికి కృషి చేస్తున్నామన్నారు. ఎవరికి ఏ బాధ వచ్చినా తానునున్నానని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన తన బిడ్డలను అంకితం చేసామన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏ తో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యులు,పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, తిరుకాల మల్లికార్జున్ గౌడ్, కొల్లూరు హరినాయుడు, చిలకా గోపి, నాని,సిరాజ్, ఫజల్, సునీతా సింగ్,సగిరాబీ, బి.షర్మిలా టాగూరు, శ్రీవారి సురేష్, సెన్నిరు కుప్పం శేఖర్, శివ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట ఉన్నత పాఠశాలలో రెజ్లింగ్ పోటీలు

**రేణిగుంట, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఒణిగుంట బాలికల ప్లస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 66వ రాష్ట్ర స్థాయి అండర్ 14,17 బాల బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ చిత్తూరు ఆధ్వర్యంలో రెజ్లింగ్ పోటీలు జరిగాయి. విజేతలను స్కూల్ గేమ్స్ కార్యదర్శి, టోర్నమెంట్ అబ్జర్వర్




రమేష్ ప్రకటించారు. అండర్ 17 బాలికల పోటీల్లో 36 కేజీ మేహతాజ్ అనంతపురం జిల్లా బంగారు పతకం, 43 కేజీల విభాగం రూతు విశాఖ జిల్లా, 46 కేజీల విభాగం కేసియా విశాఖ జిల్లా, 49 కేజీల విభాగంలో రాజేశ్వరి చిత్తూరు, 53 కేజీల విభాగంలో సుజిత జిల్లా, 57 కేజీల విభాగంలో సుప్రియ విశాఖ జిల్లా, 61 కేజీల విభాగం నీత నెల్లూరు జిల్లా, 65 కేజీల విభాగం దీపిక భువన, గుంటూరు జిల్లా, 69 కేజీల విభాగంలో తనిష్క తూర్పు గోదావరి జిల్లా, 73 కేజీల విభాగంలో శివశంకరి కడప జిల్లాల నుంచి బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. అండర్ 17 బాలుర వివిధ విభాగాల్లో 41 కేజీల విభాగంలో జయకృష్ణ శ్రీకాకుళం జిల్లా, 48 కేజీల విభాగం లో నరేంద్ర గుంటూరు, 51 కేజీల విభాగంలో భరత్ శ్రీకాకుళం జిల్లా, 55 కేజీల విభాగంలో మహేష్ విశాఖ జిల్లా, 60 కేజీల విభాగంలో శ్రీహరి గుంటూరు, 65 కేజీల విభాగంలో యశ్వంత్ చిత్తూరు జిల్లా, 71 కేజీల విభాగంలో కార్తికేయ విశాఖ జిల్లా, 80 కేజీల విభాగంలో వివేకానంద నెల్లూరు జిల్లా, 92 కేజీల విభాగంలో నాని నెల్లూరు జిల్లా, 110 కేజీల విభాగంలో రంగస్వామి అనంతపూర్ జిల్లా క్రీడాకారులు బంగారు పతకం సాధించారు. అండర్ 17 బాలుర గ్రీకో రోమన్ కేటగిరిలో 41 కేజీల విభాగంలో రామిరెడ్డి నెల్లూరు, 48 కేజీల విభాగంలో నాగ బ్రహ్మయ్య గుంటూరు, 51 కేజీల విభాగంలో చంటి గుంటూరు, 55 కేజీల విభాగంలో దుర్గా ప్రసాద్ తూర్పు గోదావరి, 60 కేజీలో వీరాంజనేయులు గుంటూరు, 65 కేజీలో వినోద్‌కుమార్‌నెల్లూరు, 71 కేజీలో యేజ్ర పశ్చిమ గోదావరి జిల్లా, 80 కేజీలో జస్వంత్ కృష్ణా జిల్లా, 92 కేజీలో రోహిత్ తూర్పు గోదావరి జిల్లా 110 కేజీలో గులాం రసూల్ ఖాన్, చిత్తూరు జిల్లా బాలుర బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. పోటీల్లో గుంటూరు జిల్లా బాలికల, బాలుర విభాగంలో ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్ దక్కించుకున్నారు. తిరుపతి స్కూల్‌గేమ్స్ కార్యదర్శి బాబు మాట్లాడుతూ గోల్డ్ మెడల్ సంపాదించుకున్న వారిని రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జరిగిన పోటీల్లో విజేతలకు అండర్ 19 చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జయరామయ్య, రేణిగుంట ప్లస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధనం, మెడల్స్ అందజేశారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో స్టెంటు వైద్య సేవలు

**- రూ.50 లక్షలు సిఎస్సార్ నిధులు వెచ్చించి సహకారం అందించిన కియా సంస్థ - కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా యాంజియో గ్రామ్ సేవలు ప్రారంభం**

**అనంతపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో** హృద్రోగులకు అవసరమయ్యే స్టెంటు వైద్య సేవలు ఇక నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనూ అందనున్నాయి. కియా సంస్థ రూ.50 లక్షలు విలువ చేసే వైద్య పరీక్షలు అందించి ఆసుపత్రిలో స్టెంటు సేవలు ప్రారంభానికి సహకారం అందించింది. మంగళవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిలు స్టెంటు అవసరాన్ని గుర్తించే యాంజియో గ్రామ్ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. యాంజియో గ్రామ్, యాంజియో ప్లాస్టీ సేవలతో సూపర్ ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగంలో సైతం శస్త్ర చికిత్సలు ప్రారంభించనున్నట్టయిందన్నారు. దీంతో ఆసుపత్రిలో అందిస్తున్న స్పెషలిస్టు వైద్య సేవల సంఖ్య ఐదుకు చేరుకుందన్నారు. న్యూరాజలీ, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ, కార్డియాలజీ, ఎండో క్రైనాలజీ లాంటి ఐదు రకాల స్పెషలిస్టు వైద్య సేవలు సూపర్ స్పెషాలిటీ సుపత్రి ఆందిస్తోందన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఎయిమ్స్‌కు బదులుగా అనంతపురం జిల్లాకు కేటాయించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఆసుపత్రిని పూరి _సా _యిలో నిర్వహించేందుకు స్పెషలిస్టు వైద్యులు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. కియా సిఎఓ కబ్డాంగ్ లీ మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో నిరంతరాయంగా పనిచేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వాములమైనందుకు




కియా సిఎఓ కబ్డాంగ్ లీ తో ప్రజా ప్రతినిధులు

సంతోషంగా ఉందన్నారు. స్థానిక ప్రజల జీవితాలు మెరుగుపరిచేందుకు కియా సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నీరజ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ రఘునందన్, జీజీహెచ్ ఆర్ఎంఓ డా.వై.వెంకటేశ్వర రావు, కార్డియాలజిస్ట్ డా.సుభాష్‌చంద్రబోస్, రేడియాలజిస్టు డా.మనోరంజన్‌రెడ్డి, కియా ప్రతినిధులు గట్టి రవిశంకర్‌రెడ్డి, కియా పిఆర్ఓ తేజశ్వి తదితరులు పాల్గొన్నారు.

# ఎపిక్ కార్డుకు ఆధార్ అనుసంధానం వంద శాతం పూర్తి

**- ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు, రవాణా శాఖ సెక్రటరీ సిఎస్ ప్రద్యుమ్న**

**చిత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ఎపిక్ కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ వంద శాతం పూర్తి చేయాలని చిత్తూరు, కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు, రవాణాశాఖ సెక్రటరీ పిఎస్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం స్పెషల్ సమ్మరి రివిజన్-2023పై కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్‌లతో కలిసి ఎన్నికల ఇఆర్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాలన్నారు.



సమ్మరి రివిజన్-2023పై అధికారులతో సమావేశమైన ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు పిఎస్ ప్రద్యుమ్న.

ఎపిక్ కార్డుకు ఆధార్‌ను అనుసంధానం చేస్తే డూప్లికేట్‌కు వంద శాతం అవకాశం వుండదన్నారు. పంచాయతీ, పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితాను పరిశీలించడానికి రాజకీయ పార్టీలు చెక్‌లిస్టులను తయారు చేసుకొని ఇపి, జెండర్ రేషియోలను పరిశీలించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇప్పటి వరకు నమోదైన ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి ఆర్డీఓలు, తహసిల్దార్లు పరిశీలించాలని, తప్పులు లేకుండా ఓటర్ల జాబితా సిద్ధం చేయడానికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులుగా నమోదైన ఓటర్లు, టీచర్లుగా నమోదు చేసుకొన్న వారిలో ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చేస్తున్న వారి ఓటు నమోదుకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, పుంగనూరు, నగరి, జిడినెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం ఇఆర్ఓలు ప్రభాకర్‌రెడ్డి, సుజన, భవాని, రేణుక, పర్వీన్, శివయ్య, రాష్ట్ర దేశం కార్యదర్శి వెంకిటీల సురేంద్రకుమార్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పరదేశి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, వైఎస్ఆర్‌సిపి ప్రతినిధి మురుగేష్, జిల్లా సిపిఎం కార్యదర్శి గంగరాజు, బిఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జీ నాగేశ్వరరావు, ఎఇఆర్ఓలు, ఎలక్షన్ సెల్ సూపరిటెండెంట్ పద్మజ, డిటి పార్థసారధి, ఎలక్షన్ విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో 25 వేల టన్నుల ధాన్యంకొనుగోలు లక్ష్యం

## జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాస్

**రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 25 వేల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు అన్నారు. మంగళవారం రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి శాంతినగర్ సమీపంలో రైతుల వద్ద కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. హమాలీ చార్జీలను సకాలంలో ఇప్పించాలని రైతులు జాయింట్ కలెక్టర్‌ను కోరారు. అడ్డతీగల, దేవీపట్నం, రాజవొమ్మంగి, రంపచోడవరం, గంగవరం మండలాల్లో 11 ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా 160 మంది రైతులు నుండి 1,255 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రూ.2 కోట్ల 56 లక్షల రైతులకు ఇవ్వాల్సి ఉండగా, రూ.72 లక్షలను వారి ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. జిల్లాలో 60 వేల ఎకరాల్లో వరిసాగు చేస్తుండగా, 1.50 టన్నుల ధాన్యం దిగుబడికి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్, ఏయస్ఓ శ్రీహరి, తహాశీల్దారు వై.వి. సుబ్రమణ్యా చారి, వ్యవసాయశాఖ ఏడి కంకిపాటి సావిత్రి, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ, ఏఓ రమేష్‌నాయుడు, ప్రదీప్, రైతులు పాల్గొన్నారు. జెడ్డంగిలో సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను జిల్లా డియం తనిఖీ రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో గల మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను జిల్లా డియం గణేష్‌కుమార్ తనిఖీ చేసారు. ఆన్‌లైన్‌లో ఉన్న స్టాక్‌ను ప్రస్తుతం నిల్వ ఉన్న దానిని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసారు. గోడౌన్‌లో ఉన్న మొత్తం స్టాక్‌ను స్వయంగా లెక్కించారు.

ఈకార్యక్రమంలో ఏయస్ఓ శ్రీహరి, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.




రాజవొమ్మంగిలో ధాన్యం కళ్ళాల వద్ద రైతులుతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు



చింతావిశ్వేశ్వరరావుకు స్వామి అమ్మవార్లచిత్రపటాలను అందిస్తున్న చైర్మన్

# శివయ్య సేవలో నవయుగ అధినేత విశ్వేశ్వరరావు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని సేవలో మంగళవారం రాజగోపురం పునర్నిర్మాణం చేపట్టిన నవయుగ కన్‌స్ట్రక్షన్స్ అధినేత చింతా విశ్వేశ్వరరావు కుటుంబసభ్యులతో పాల్గొన్నారు.వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు,ధర్మకర్తల మండలి స్వాగతం పలికారు.గతంలో విశ్వేశ్వరరావు విచ్చేసినపుడు ఇక్కడ చేపడుతున్న కాటేజీల స్కీంకు సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా రాజగోపురానికి కొత్త వెలుగులు కల్పించారు.మంగళవారం ఆయన కుటుంబసభ్యులతో రాగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వతహాగా హాజరై పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్ల అంతరాల దర్శనం తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లను ఆలయ పిఆర్ఓ కిషోర్‌కుమార్‌రెడ్డి, ఆలయ ఇన్సెపెక్టర్ హరియాదవ్, పార్థసారధిరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.




# ఆవిష్కరణ, శ్రేష్టత, వ్యవస్థాపకత విలువలతో వ్యాపార అభివృద్ధి

**అమరరాజా గ్రూప్ చైర్మన్, కో ఫౌండర్ జయదేవ్ గల్లా**

**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆవిష్కరణ, శ్రేష్టత, వ్యవస్థాపకత, అనుభవాలు..బాధ్యత అనే కీలకమైన ఐదు విలువలపై ఆధారపడి ప్రతి సంవత్సరం తిరుపతి ప్రాంతంలోని వ్యాపారవేత్తలు,సంస్థలకు అవార్డులు అందజేయాలని నిర్ణయం తీసుకున్నట్లు అమరరాజా గ్రూప్ ఛైర్మన్, కో ఫౌండర్ జయదేవ్ గల్లా తెలిపారు. ఈ నిర్ణయం తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డులు నగదు బహుమతితో బాటు అమరరాజ సంస్థ సీనియర్ లీడర్ల మెంటార్‌షిప్‌తో వస్తాయన్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ట్రాఫిక్ ఐలాండ్‌లు, కొన్ని బస్‌షెల్టర్లను ఏర్పాటుచేయడం, వాటి నిర్వహణ బాధ్యత తామే తీసుకుంటామని జయదేవ్ తెలిపారు. మంగళవారం తిరుపతిలో అట్టహాసంగా అమరరాజా 37వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న సంస్థఎండి, వ్యవస్థాపక ఛైర్మన్ గల్లా రామచంద్రనాయుడు, అమరరాజా గ్రూప్ ఛైర్మన్, కో ఫౌండర్ జయదేవ్ గల్లా మాట్లాడుతూ యుఎస్‌డి 1.5 బిలియన్ సంస్థ అమరరాజా గ్రూప్‌అన్నారు. విభిన్న రంగాలలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ఈ సంస్థ 37వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుందన్నారు. 1985లో అమరరాజా పవర్ సిస్టమ్స్‌గా ప్రారంభించి దేశవ్యాప్తంగా ఏడు కంపెనీలు, 16 వ్యాపారాలు, 16వేలమంది ఉద్యోగులతో విస్తరించిందన్నారు. ఈ సందర్భంగా నిరుపేద వర్గాలకు చెందిన 10,12వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గల్లా అరుణకుమారి, డాక్టర్ రమాదేవి గౌరినేని, హర్షవర్ధన్ గౌరినేని, విక్రమాదిత్య గౌరినేని ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లింగ్‌లో 15మంది అరెస్టు

**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాత వార్తప్రతినిధి:** శేషాచలం అటవీ ప్రాంతం నుంచి ఎర్రచందనం దుంగలను అక్రమంగా రవాణా చేస్తున్న సంఘటనలో 15మంది ముద్దాయిలను టాస్క్‌ఫోర్స్ విభాగం పట్టుకుంది. 3 కేసుల్లో 127 ఎర్రచందనం దుంగలను, 6 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి కె.చక్రవర్తి తెలిపారు. కర్నూలు రేంజి డిఐజి సెంధిల్‌కుమార్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ విభాగం మూడు ప్రాంతాల్లో విస్తృతంగా కూంబింగ్ చేపట్టి దాడులు చేయగా అక్రమరవాణా వెలుగుచూసిందన్నారు



# 25న బాలకాండ అఖండపారాయణం

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమలలో జరుగుతున్న బాలకాండ పారాయణంలో 25వతేదీ ఆదివారం 14వ విడత అఖండపారాయణం చేపట్టనున్నారు. ఆదివారం ఉదయం 8.30గంటల నుంచి 10.30గంటల వరకు బాలకాండలోని 66వ సర్గనుంచి 70 సర్గల వరకు 134 శ్లోకాలను పారాయణం చేస్తారు.

యోగవాసిస్టం, ధన్వంతరి మహామంత్రం కలిపి 25 శ్లోకాల పారాయణం జరుగుతుంది.

మొత్తం 159 శ్లోకాలను పారాయణం చేస్తారు.

# వైకుంఠద్వార దర్శనం

**శ్రీవాణి టిక్కెట్లు 22న ఆన్‌లైన్‌లో విడుదల**

**- జనవరి 2 నుంచి 11వరకు రోజుకు 2వేల టిక్కెట్లు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రముఖ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం 2023 జనవరి 2వతేదీ నుంచి 11వరకు పదిరోజుల పాటు తెరిచి ఉంచే వైకుంఠద్వార దర్శనాల కోసం శ్రీవాణి టిక్కెట్లు విడుదలకు సిద్ధమైంది. ఇందుకు 22వతేదీ (రేపు)గురువారం ఉదయ 9గంటలకు ఆన్‌లైన్‌లో జారీచేయనుంది. రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేలు రూపాయలు విరాళం, 300 రూపాయలు దర్శన టిక్కెట్ కొనుగోలు చేయాల్సి ఉంది. ఆన్‌లైన్‌లో ఈ టిక్కెట్లను బుక్‌చేసుకున్న భక్తులకు జనవరి 2వతేదీ నుంచి 11వరకు పదిరోజులపాటు ఆనందనిలయంలో జయ విజయుల వరకు మహాలఘులో మాత్రమే దర్శనం చేసుకునే అవకాశం కల్పిస్తారు. సాక్షాత్తు అలవైకుంఠంలో శ్రీమహావిష్ణువే కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించాడు. శేషాచలంలో వేంకటాద్రి పర్వతంపై నిర్మితమైన ఆలయంలోపల ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారం మోక్షమార్గం 2023 జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా తెరవనున్నారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో మాత్రమే వైకుంఠద్వారం తెరిచి భక్తులకు ముక్తిని కల్పించడం పరిపాటి. 2023 జనవరి 2వ తేదీ నుంచి 11వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు. ఇందులో ఆన్‌లైన్‌లో రోజుకు 2వేలు శ్రీవాణి టిక్కెట్లు విడుదల చేసి భక్తులకు మోక్షమార్గం దర్శనం భాగ్యం కల్పిస్తారు. ఇక మిగిలిన దర్శనాల్లో సామాన్యభక్తులకు సమయనిర్ధేశిత సర్వదర్శనం 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 25వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల టిక్కెట్లు జారీచేయనున్నారు. దేవదేవుడికి అన్ని రకాల ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. భక్తులకు ఆ పదిరోజులు మహాలఘుదర్శనం లోనే స్వామివారి దర్శనం కల్పిస్తున్నారు. 2023 జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశిన తిరుమలలో ఉదయం స్వర్ణరథం ఊరేగింపు ఉంటుంది. 3వతేదీ స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు.

# ప్రేమ విఫలమైందని ఒడిశా యువకుడి ఆత్మహత్య

**శాంతిపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త** ప్రేమ విఫలమైందని ఒడిస్సా రాష్ట్రానికి చెందిన యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరు జిల్లా శాంతిపురంలో వెలుగు చూసింది. రాళ్లబూదుగూరు ఎస్సై మునస్వామి తెలిపిన మేరకు వివరాలిలా.. ఒడిస్సా రాష్ట్రం రఘునందపురం తాలూకా పరమహంస గ్రామంకు చెందిన బాబు అనే ముస్తార్ (20) శాంతిపురంలోని శరవణ భవన్ హోటల్‌లో వంటమనిషిగా పనిచేసేవాడు. ఇతను స్థానిక అశోక్‌రెడ్డి భవనంలో అద్దెకు నివశించేవాడు. అయితే సోమవారం రాత్రి తన పని ముగించుకుని ఇంటికి వచ్చి కడపలో ఉన్న తన అన్న అస్పత్‌కు ఫోన్‌లో తన ప్రేమ విఫలమైందని తాను ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపాడన్నారు. ఈ విషయంగా అస్పత్ హోటల్ యజమానికి మంగళవారం సమాచారం ఇవ్వడంతో హోటల్ యజమాని స్థానికులతో కలసి వచ్చి గదిని పరిశీలించగా అప్పటికే బాబా మస్తార్ ఫ్యానుకు ఉరేసుకుని మృతి చెంది ఉండడాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 'సంక్షేమం, అభివృద్ధిలో ముమ్ముందుకు'

## - నిర్భయానికి, ఆత్మస్థైర్యానికి చిరునామా జగన్

## - జగన్ 50వ పుట్టినరోజు వేడుకల ప్రత్యేకం

**ఘంటా విజయకుమార్ - విజయవాడ:** ఆయన రాష్ట్ర ప్రజలకు వైఎస్ రాజశేఖరరెడ్డి కుమారుడిగా పరిచయం,ఆయన మరణానంతరం ఏపీ రాజకీయాల్లో ఆ స్థానానికి తగిన వారసుడు ఉండరేమో అని సందేహపడుతున్న దశలో సర్వేలు,అంచనాలను తారుమారు చేస్తూ ఏపీ ముఖ్యమంత్రి పదవిని ఆయన అలంకరించారు.తండ్రిని మించిన తనయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు.ఆయనే ఏపీ సీఎం జగన్.ఉద్దండులైన విపక్షనేతలను,సినిమా గ్లామర్లను,వ్యతిరేక మాధ్యమాలను తట్టుకుంటూ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు సాగిపోతున్నారు.ఏపీ సీఎం జగన్ ఈనెల 21న 50వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజాపాలనాయాత్ర రెండవ ఏటిని దాటి మూడవ మజిలీలోకి ప్రవేశించింది.అడుగున విపక్షాల నుంచి చికాకులు,పథకాల అమలుకు కోర్టుల అడ్డంకులు, అవరోధాలు,కువిమర్శలు అన్నింటిని అధిగమిస్తూ అజేయంగా ముందుకు సాగుతుంది జగన్ పరిపాలన



యాత్ర.జనం గుండెల్లో రెండేళ్ళ పాలన ఆయనకు మంచి గుర్తింపునే ఇచ్చింది.విపక్షాల విమర్శలను పక్కనపెడితే జనం జగన్ పాలనను మెచ్చారనడానికి స్థానికసంస్థల ఎన్నికలు,తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక నిదర్శనం.,రెండేళ్ళ జగన్ ప్రభుత్వ పాలనా విధానంలో నాలుగు కోట్లుమందికి రమారమీ రూ.రెండు లక్షల కోట్లకోట్లుకు పైగా ప్రయోజనం కల్పించారు.కరోనా సంక్లిష్ట పరిస్థితుల్లోను తట్టుకుండా,అనుకొని అతిధుల్లా తరుముకుని వచ్చే అవాంతారాలను చిరునవ్వుతో ఎదుర్కొంటూ సీఎం జగన్ తన పాలనను కొనసాగిస్తున్నారు.ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన నవరత్నాలు వాగ్దానాలను దాదాపు పూర్తిస్థాయిలో పూర్తి చేసింది.ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన ప్రతి వాగ్దానాలన్నింటిని కరోనా కష్టకాలాన్ని ధైర్యంగా ఎదుర్కొని అమలు చేస్తున్నారు ముఖ్యమంత్రి జగన్,విపక్షాల ఆరోపణలు,ప్రత్యర్థుల విరుపులు అన్నింటిని సాదాసీదా అంశాలుగా తీసివేస్తూ అభివృద్ది బాటలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు.దేశ చరిత్రలో ఒక సంచలనంగా గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్య నినాదానికి అనుకూలరీతిలో గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.కరోనా కష్టకాలంలో నిబ్బరంగా వ్యవహరిస్తూ ప్రజల్లో భయం కొట్టే దిశలో చర్యలు తీసుకున్నారు. జగనన్న అమ్మ ఒడి పథకం. బ్రతుకులు మార్చే గుడిగా మార్చారు.1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న పిల్లలను బడికి పంపే పేద విద్యార్థుల తల్లులకు రు.15వేలు చొప్పు ఆర్థిక సహాయం. ఏటా దాదాపు రు.6,500 కోట్లతో 45లక్షల మంది తల్లులకు తద్వారా సుమారు 90 లక్షలమంది పిల్లలకు లబ్ధి కల్పించారు.మనబడి నాడు-నేడు రాష్ట్రంలో దాదాపు 45వేల పాఠశాలల స్థితిగతులను సమూలంగా మార్చివేసి మెరుగైన మౌళిక సదుపాయాలు చేపట్టేందుకు వినూత్న కార్యక్రమం అమలులోకి తెచ్చారు. మొదటి విడతలో 15,715 పాఠశాలల్లో రు.3,600 కోట్ల వ్యయంతో వసతుల కల్పించారు.మధ్యాహ్న భోజనపథకాన్ని జగనన్న గోరుముద్దగా మార్చి,రాష్ట్రవ్యాప్తంగా 45,484 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 36,64,62మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఇంటి భోజనంగా అందిస్తున్నారు.బడుగు,బలహీన కుటుంబాల విద్యార్థులో సృజనాత్మక శక్తికి పదునుపెడుతూ,పోటీ పరీక్షలను తట్టుకుని ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా ప్రభుత్వ పాఠశాల్లో ఇంగ్లీషు మీడియంలో బోధన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు.,ప్రాథమికస్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన జరుగుతుంది.నాడు,నేడు కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీలను ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు తీర్చిదిద్దుతున్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా ప్రతి విద్యాసంవత్సరం అన్ని ప్రభుత్వ, యాజమాన్య విభాగాలకు చెందిన పాఠశాలల్లోని విద్యార్థులందరికీ ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, మూడు జతల యూనిఫారంలు, బ్యాగ్‌తో కూడిన కిట్ అందజేస్తున్నారు.దీనికి తోడుగా ఈ ఏడాది ఇంగ్లీషు - తెలుగునిఘంటవును అందిస్తోంది.జగనన్న విద్యాదీవెన ద్వారా పేదవిద్యార్థులకు కూడా పెద్ద చదువులు. పాలిటెక్నిక్ నుండి పిజి వరకు చదివే పేద విద్యార్థులకు రు.3,700 కోట్ల వ్యయంతో పూర్తి ఫీజు రీఇంబర్స్‌మెంట్. ఈ సాయం నేరుగా ఇక తల్లుల ఖాతాకు జమచేస్తారు, జగనన్న వసతి దీవెన - పేద విద్యార్థులకు ఆలంబనగా నిలుస్తున్నారు. పాలిటెక్నిక్ నుండి పిజి వరకు చదివే పేద విద్యార్థులకు వసతి దీవెన క్రింద ఏటా రు.2,300 కోట్ల ఖర్చుతో భోజన, వసతి కొరకు ప్రతి విద్యార్థికి ఏటా రు.20వేలు సాయం రెండు విడతల్లో అందజేస్తారు.వైయస్ఆర్ రైతు భరోసా - వ్యవసాయానికి ఊతంగా అమలు చేస్తున్నారు.ఏటా రు.13,500 చొప్పున 5 సంవత్సరాలకు రు.67,500 పెట్టుబడి సాయం. పంట వేసేటప్పుడు, పంట కోసేటప్పుడు, సంక్రాంతి పండుగ నాటికి మూడు విడతలుగా, 49లక్షలమంది రైతులకు దాదాపు రు.6,500 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నారు.,రాష్ట్రంలో 10,641 రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు ఓ సంచలనంశం.. రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు, ఈ-క్రాపింగ్ ద్వారా రుణాలు ఇప్పించడం దగ్గర నుండి ఇన్సూరెన్స్ వరకు, పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర రు.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసారు. డా.వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పేదవాడికి కూడా పెద్ద వైద్యం అందుతుంది.ఆదాయ పరిమితి రు.5లక్షలకు పెంచడంతో దాదాపు 95శాతం ప్రజలకు అందుబాటులో ఆరోగ్యశ్రీ సేవలు. రు.1,000కు మించిన వైద్యఖర్చులు ఆరోగ్యశ్రీ పరిధిలోకి. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై మహానగరాల్లో కూడా సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలు. ఆరోగ్య ఆసరాతో రోగులు కోలుకునే సమయంలో రోజుకు రు.225, నెలకు రు.5వేలు ఆర్థికసాయం. గడచిన ఏడాదిలో 6,24,000 మందికి రు.1,534 కోట్లు వ్యయంతో చికిత్స. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రు.680 కోట్లు జగన్ ప్రభుత్వమే చెల్లించింది.అనుహ్యాంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి కాన్సర్,కోవిడ్,బ్లాక్‌ఫంగస్‌ను చేర్చారు.గ్రామ/వార్డు సచివాలయాలు వ్యవస్థద్వారా గడపవద్దకే ఇక అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తెచ్చారు.11,162 గ్రామ, 3,842 వార్డు సచివాలయాల్లో నిర్దిష్ట కాలపరిమితితో 541కు పైగా సేవలు. గ్రామాల్లో ప్రతి 2వేలమందికి, పట్టణాల్లో ప్రతి 4వేలమంది జనాభాకు ఒక సచివాలయం. ప్రతి సచివాలయంలో ప్రజలకు వివిధ సేవలు అందించడానికి 10 నుండి 12మంది శాశ్వత ఉద్యోగుల నియామకం చేసారు.యావత్తు భారత చరిత్రలో ఒక నవశకం అన్న రీతిలో 1,93,421 మంది గ్రామవాలంటీర్లు, 74,659 వార్డు వాలంటీర్ల నియామకం ద్వారా ప్రజలకు ఇంటివద్దే ప్రభుత్వ సేవలు లభ్యంలోకి తెచ్చారు, వివక్షకు తావు లేకుండా, లంచాల ప్రమేయం లేకుండా ప్రతి గడపకూ సేవలు అందిస్తున్నారు. వైయస్ఆర్ పెన్షన్ కానుక - పించన్లు ఇక ఠంచన్‌గా అందిస్తున్నారు,గత ప్రభుత్వం పెట్టిన ఖర్చుకు 3రెట్లు ఎక్కువగా 58,00,000లక్షలకు పైగా లబ్ధిదారులకు దాదాపు రు.16,000 కోట్లు పించన్‌ల పంపిణీ. గ్రామవాలంటీర్ల ద్వారా ప్రతి నెలా 1వ తేదీన లబ్ధిదారులకు ఇంటివద్దనే పెన్షన్ల పంపిణీ. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రు.2,250, దివ్యాంగులకు నెలకు రు.3వేలు, డయాలసిస్, తలసేమియా, సికిల్‌సెల్, హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు నెలకు రు.10వేలు అందజేస్తున్నారు. దశలవారీగా మద్య నియంత్రణ - అక్కాచెల్లెమ్మల కళ్ళలో ఆనందం వెల్లివిరిసేలా జగన్ చర్యలు తీసుకున్నారు. మద్యం అమ్మే షాపుల సంఖ్య 33శాతం కుదింపు. 43వేల బెల్టుషాపుల తొలగింపు. 4,380 పర్మిట్ రూమ్‌లు రద్దు. మద్యం అమ్మకాల వేళలు కుదింపు. తద్వారా ఇప్పటికే 24శాతం ఐఎమ్ఎఫ్ఎల్, 55శాతం బీరు విక్రయం తగ్గింది. ఇక షాక్ కొట్టే రేట్లతో మద్యం అమ్మకాలు మరింత తగ్గే అవకాశం. వైయస్ఆర్ జగనన్న దేశ చరిత్రలోనే ఏకకాలంలో గత ఏడాది డిసెంబరు 25న ప్రభుత్వం దాదాపు 23000కోట్లుతో 31లక్షల మందికి ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసింది.రెండుదశలుగా ఇళ్ళ నిర్మాణాన్ని ఆ స్థలాల్లో నిర్మిస్తుంది. వైయస్ఆర్ వాహనమిత్ర పథకం ద్వారా 1,74,000 మంది ఆటో, టాక్సీ, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్ కమ్ ఓనర్లకు ఏటా రు.10వేలు ఆర్థిక సాయం, 5 ఏళ్ళలో నేరుగా లబ్దిదారులు బ్యాంకుఖాతాల్లో రు.50వేలు జమ చేస్తున్నారు,.. వైయస్ఆర్ కంటి వెలుగుపథకం ద్వారా రు.560 కోట్లతో రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా కంటి వైద్యసేవలు, 6నెలల వ్యవధితో ఒక్కో దశలో కోటి మంది లబ్దిదారులకు నాణ్యమైన ఉచిత కంటి వైద్యసేవలు చేస్తున్నారు. వైయస్ఆర్ లా నేస్తం ద్వారా యువ న్యాయవాదులు వృత్తిలో స్థిరపడేవరకు మూడేళ్ళపాటు నెలకు రు.5వేలు ఆర్థిక సాయం.. వైయస్ఆర్ మత్యకార భరోసా పథకం క్రింద రాష్ట్రంలో లక్షకు పైగా మత్యకారుల కుటుంబాలకు చేపలవేట నిషేదకాలంలో ఏడాదికి రు.10వేలు ఆర్థికభృతి చెల్లింపు. వైయస్ఆర్ నేతన్న హస్తం మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రు.24వేలు ఆర్థికసాయం. దీనివలన 85వేల చేనేత కుటుంబాలకు లబ్ధి.

ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా 51,488మంది కార్మికులకు ఉద్యోగభద్రత. దీనివలన ప్రభుత్వంపై నెలకు రు.300కోట్లు వంతున సంవత్సరానికి రు.3,600కోట్ల ఆర్థికభారం. వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలపై కట్టవలసిన వడ్డీ రు.1,400 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుంది. రాష్ట్రంలో 8.7 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 91లక్షల మందికి దీనిద్వారా లబ్ది. రాష్ట్రంలో ఉన్న దాదాపు లక్ష చిన్న పరిశ్రమలకు పెద్ద మేలు జరిగేవిధంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎమ్ఎస్ఎమ్ఇ) రు.1,110 కోట్ల రీస్టార్ట్ ప్యాకేజీ జగనన్న ప్రభుత్వం అందించింది. గత ప్రభుత్వం బకాయిలు రు.827.5కోట్లతో సహా రు.905కోట్లు పారిశ్రామిక ప్రోత్సాహాలు విడుదల. మూడునెలల విద్యుత్ బిల్లులపై రు.187.80 కోట్ల స్థిర విద్యుత్‌ఛార్జీలు మాఫీ. రు.200కోట్లతో వర్కింగ్ క్యాపిటల్‌తో నిధి ఏర్పాటు చేసారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో మతపరమైన సేవలు అందిస్తున్న అర్చకులు, ఇమామ్‌లు, మౌజమ్‌లు, ఫాస్టర్లకు కోవిడ్-19 లాక్‌డౌన్ కాలంలో ఉపశమనంగా రు.5వేల ఆర్థిక సహాయం అందజేత. 33,803మంది అర్చకులకు రు.16,97,00,000, 12,646మంది ఇమామ్‌లు, మౌజమ్‌లకు రు.5,82,00,000, 29,841మంది ఫాస్టర్లకు రు.14,92,05,000, మొత్తం 77,290మందికి రు.37,71,00,000 అందజేసారు.ఈ ఏడాది వీరందరికి ఇచ్చే గౌరవవేతనాలు పెంచారు.వైఎస్సాఆర్ జలకళద్వారా రైతులకు బోరులు,వైఎస్సాఆర్ చేయూత.వైఎస్సార్ ఆసరా ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నారు.కాపునేస్తం,ఈబీసీ నేస్తం పథకాల ద్వారా అగ్రవర్ణాలకు అండగా నిలుస్తున్నారు.56బీసీ,బీసీ ఉపకులాలకు కార్పోరేషన్లు, కాపు,కమ్మ,రెడ్డి,క్షత్రియ,వైశ్య సామాజికవర్గాలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసారు.జగన్ 50వ జన్మదినాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తున్నాయి,రికార్డు స్థాయిలో రక్తదానం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. విజయవాడలో మంత్రి రోజా ఆధ్వర్యంలో సాంస్కృతిక సంబరాలు,తలశిలరఘురామ్,వసంత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గొల్లపూడిలో,జగ్గయ్యపేటలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, నందిగామలో ఎంఎల్ఏ,ఎంఎల్సీ మొండితోక జగన్,మొండితోక అరుణ్‌ల ఆధ్వర్యంలో జగన్ జన్మదినం సందర్భంగా పలు ఉత్సవాలు నిర్వహించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను ఒక రోజు ముందుగానే ఉత్సవాలు జరుగుతున్నాయి.

# అంబటి వెంటనే రాజీనామా చేయాలి

## -మంగమ్మ దంపతులకు హాని జరిగితే ఆయనదే బాధ్యత

## -జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : బోనబోయిన

**గుంటూరు అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన సత్తెనపల్లి నియోజకవర్గంలో పేదల్ని ఆదుకోవాల్సిన మంత్రి అంబటి వారినే దోచుకుతింటున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు.మంగళవారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో మంత్రి అంబటి బాధిత కుటుంబ సభ్యులతో కలసి బోనబోయిన విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా బోనబోయిన మాట్లాడుతూ ప్రజల సొమ్మును సీఎం జగన్‌రెడ్డి తరహాలోనే మంత్రి అంబటి దోచుకుంటున్నాడని ఘాటుగా వ్యాఖ్యానించారు.మంత్రి తన అనుచరులను అడ్డుపెట్టుకొని బాధితుల సీఎం ఆర్ఎఫ్ సొమ్మును నొక్కేసేందుకు తెగబడ్డారని ఆరోపించారు.జయహో బిసి సభ పెట్టి బీసీలను మోసగిస్తున్న సీఎం జగన్ ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి




మంగళవారం గుంటూరులో మీడియాతో మాట్లాడతున్న బోనబోయిన', గుంటూరుజిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తదితరులు

ఆగడాలను భరిస్తున్న సత్తెనపల్లి ప్రజలు తిరగబడాల్సిన అగత్యం ఏర్పడిందన్నారు.గత ఆదివారం సత్తెనపల్లిలో జరిగిన కౌలురైతు భరోసా సభలో తమ అధినేత పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి అంబటి ఉత్తరకుమార ప్రగల్భాలు పలికాడని గుర్తుచేశారు.ఇప్పుడు స్వయానా అంబటి బాధితులే మీడియా ముందుకు వచ్చి వారి గోడు వెళ్ళబోసుకుంటున్నారని స్పష్టం చేశారు.తనపై వచ్చిన ఆరోపణలు ఎవరైనా నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని శపథం చేసిన అంబటి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సత్తెనపల్లికి చెందిన బాధితురాలు తురకా మంగమ్మ మాట్లాడుతూ తమ కుమార్డు ఓ రెస్టారెంట్ సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా చనిపోయాడని ఇందుకు గాను ప్రభుత్వం నుంచి రూ.5లక్షల పరిహారం వచ్చిందన్నారు.అయితే రూ.5లక్షల చెక్కు ఇవ్వాలంటే రూ.2.50లక్షల లంచం ఇవ్వాలని మంత్రి అంబటి రాంబాబు,మున్సిపల్ ఛైర్మన్ భర్త సాంబశివరావులు డిమాండ్ చేశారన్నారు.తమ కొడుకు మృతితో వచ్చిన డబ్బులతో తమ కుమార్తె పెళ్ళి చేసుకుంటాం అని మంత్రికి విన్నవించినా తమ వాటా తమకు ఇవ్వాలిసిందేనని డిమాండ్ చేసినట్లు చెప్పారు.తమకిక న్యాయం జరగదని భావించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆశ్రయించామని తెలిపారు.పవన్ సత్తెనపల్లి సభ ముగిసిన నాటి నుంచి వైసీపీ నేతల నుండి తమకు బెదిరింపులు వస్తున్నాయని బాధితులు తురకా మంగమ్మ వాపోయారు.తమ కొడుకు మృతి పరిహారం చెక్కు ఇప్పించాలని బాధితులు వేడుకుంటున్నారు. మంగమ్మ దంపతులకు ఏదైన హాని జరిగితే అంబటి'దే బాధ్యత : గుంటూరుజిల్లా జనసేన అధ్యక్షుడు' గాదె' తురకా మంగమ్మ దంపతులకు వెంటనే పరిహారం చెక్కు ప్రభుత్వాధికారులు మంగళవారం సాయంత్రంలోపు ఇవ్వకుంటే సత్తెనపల్లి ఆర్డీఓ ఆఫీస్ వద్ద ఆందోళన చేస్తామని స్పష్టంచేశారు.అవసరమైతే జనసేన పార్టీ ఆమరణ నిరాహార దీక్షకు దిగుతుందని హెచ్చరించారు.మంగమ్మ కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు గాదె స్పష్టంచేశారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు,జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు నారదాసు ప్రసాద్,కొమ్మిశెట్టి సాంబశివరావు,కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి,మధులాల్,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో కల్యాణమండపాల అడ్వాన్స్‌బుకింగ్ నిలుపుదల


## -మరింత అధునాతనంగా ఏడు కాటేజీల మరమ్మతులు

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలకొండపై సాక్షాత్తు ఏడుకొండల వెంకన్న సన్నిధిలో యువతీయువకులు జంట పెళ్ళితో ఒక్కటవ్వాలని ఉవ్విళ్ళూరుతుంటారు. అదే రీతిలో విశ్వాసంతో దేశం నలుమూలల నుంచి పలువురు తిరుమలలో పెళ్ళిళ్ళు జరుపుకునేందుకు తక్కువ ధరకు టిటిడి కల్యాణమండపాలు ఉన్నాయి. పలు కాటేజీల్లో ఈ కల్యాణమండపాలు ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. ఎప్పుడో కొన్నేళ్ళ క్రిందట కల్యాణమండపాలుగాతీర్చిదిద్దిన వీటిని నేటి అవసరాలకు అనుగుణంగా మరింత అధునాతనంగాతీర్చిదిద్దాలని టిటిడి నిర్ణయించింది. ఇందుకు ఇప్పటికే కొండపై అందుబాటులో ఉన్న ఎస్ఎంసి 226ఎ, ఎస్ఎంసి 226బి, 237 ఎ, 237 బి, 248 ఎ, 248 బి, ఎటిసి 99కల్యాణమండపాలను పూర్తిగా అభివృద్ధిచేయాలని నిర్ణయించారు. ఇందుకోసం 2023 మార్చి 1వతేదీ నుంచి అడ్వాన్స్ బుకింగ్ రద్దుచేయనున్నారు. కల్యాణమండపాలు అభివృద్ధి పనులు పూర్తిచేసిన తరువాత తిరిగి భక్తులకు కేటాయించడం జరుగుతుందని టిటిడి తెలిపింది.

# ప్రభుత్వానికి తొత్తులుగా పోలీసు అధికారులు

## -తిరుపతిలో నటుడు మోహన్‌బాబు సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా మారిపోయారని, నిజాలు మాట్లాడితే ఉద్యోగాలు పోతాయనే భయమని సినీనటుడు,కలెక్షన్ కింగ్ మంచు మోహన్‌బాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో జరిగిన ఓ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిధిగా హాజరైన మోహన్‌బాబు కొందరు పోలీసు ఉన్నతాధికారులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఏడు ఎనిమిది సంవత్సరాల నుంచి తాను ఎలాంటి కార్యక్రమాలకు హాజరుకాలేదని, విశాల్ ఫోన్‌చేసిన వెంటనే తిరుపతికి రావడం ,ఈ కార్యక్రమానికి వచ్చానని అన్నారు. విశాల్ చేసిన 32 చిత్రాలు సూపర్‌డూపర్ హిట్ అయ్యాయని, శ్రీవారి పాదాలు, షిరిడి సాయిబాబా సాక్షిగా ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఒక సంచలనం సృష్టించబోతోందని కొనియాడారు. విశాల్‌కు పొగరు ఉందని , ఆ పొగరుతోనే అద్భుత చిత్రాలను తీస్తున్నారని మోహన్‌బాబు తెలిపారు. విశాల్ ఈ చిత్రం వెనుక ఒక కానిస్టేబుల్ కథ ఉంటుందని, పోలీసులంటే తనకు ఎంతో గౌరవం ఉందన్నారు. పోలీసులకే మొదట నిజాలు తెలుస్తాయని, అయితే రాజకీయ పరంగా చూస్తే రాష్ట్రాల్లో ఏ



ప్రభుత్వం పాలనలో ఉంటుందో ఆ పాలకులకు పోలీసులు మద్దతు పలుకుతారని, లేకుంటే ఉద్యోగాలు ఊడిపోయే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు ప్రభుత్వాలకు కొమ్ముకాయడంతనను ఎంతగానో బాధకు గురిచేస్తుందనిమోహన్‌బాబు అన్నారు.

# భారతీయ సంస్కృతిని కాపాడుకోకుంటే భవిష్యత్తులో విపత్తు తప్పదు

## -ప్రముఖ తత్వశోధకులు గెంటేల వెంకటరమణ

**జగ్గయ్యపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ప్రపంచానికి, సర్వమానవాళికి ధర్మం, వేదం అందించిన భారతీయ సంస్కృతిని కాపాడుకోకుంటే భవిష్యత్ తరాలకు విపత్తు తప్పదని, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని, శాంతి పరిమళాలను విస్తరింపజేసే జాతి మనుగడకు, సంప్రదాయాలను సంరక్షించుకోవటంతోపాటు వాటిని భావి తరాల వారికి అందివ్వటాన్ని మించిన దేశభక్తి మరొకటి లేదని ఉద్ఘాటించిన సద్గురు శ్రీశివానంద భగవాన్ ప్రభోదాన్ని ప్రతి ఒక్కరూ శిరోధార్యం చేసుకోవాలని ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ ఉద్బోధించారు. మహామహోపాధ్యాయ సద్గురు శ్రీకందుకూరి శ్రీశివానందమూర్తి జయంతోత్సవం వరంగల్‌లోని ములుగు రోడ్‌లోగల శ్రీగురుధామ్ సప్తధామంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో సద్గురు అధిష్టానం కిక్కిరిసిపోయింది. శ్రీశివానందగురు కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో కార్యనిర్వాహక బృంద ప్రతినిధి గోపీచంద్ పర్యవేక్షణలో సద్గురు మూర్తి జయంతి వేడుక కన్నుల పండువగా జరిగింది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పరిసర గ్రామాల నుండి దాదాపు వంద మంది భక్తులు ఈవేడుకలకు తరలివెళ్ళి సద్గురు ఆరాధనలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికడుతున్నాం

## తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదారాబాద్ (హాయత్‌నగర్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండడం వల్లే తెలంగాణలో నకిలీ మద్యాన్ని అరికట్టగలుతున్నామని తెలంగాణ ఎక్సైజ్ శాఖామాత్యులు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హాయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు దాడిచేసి పట్టుకున్న 2.50 కోట్ల రూపాయల నకిలీ మద్యానికి సంబంధించిన వివరాలను ఆయన మంగళవారం హాయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరులకు వివరించారు. ఈ వ్యవహారంలో మొత్తం 10 మంది నిందితులను గుర్తించినట్లు తెలిపారు. ఈ నెల 16న కల్తీ మద్యంపై ముందస్తుగా సమాచారం వచ్చిందని, ఒక బెల్టు షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని తీగలాగగా పూర్తి డొంక కదిలిందన్నారు. హాయత్‌నగర్‌తో పాటు అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్ మండలాల పరిధిలో నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని గుర్తించినట్లు తెలిపారు. ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాలతో పూర్తి విచారణ జరిపి డంప్‌ను స్వాధీనం చేసుకున్నారని మంత్రి వివరించారు. తెలంగాణ నుంచి ఖాళీసీసాలు, లేబుల్లు, అట్టపెట్టెలు తీసుకువెళ్లి ఒరిస్సా రాష్ట్రం కటక్ జిల్లా అబయ్‌పూర్ అటవీ ప్రాంతంలో నకిలీ మద్యం తయారు చేస్తున్నారని తెలిపారు. సదరు మద్యంలో ఆల్కాహాల్ శాతం కూడా రెగ్యులర్ మద్యంలో ఉండేలాగానే ఉందని, లేబుల్లు, బార్‌కోడ్ కూడా ఒకేలా ఉందన్నారు. నిందితులు అక్కడినుంచి మద్యాన్ని తీసుకువచ్చి స్థానికంగా ఉన్న బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏదేమైనా ఎక్సైజ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పెద్దఎత్తున మద్యాన్ని పట్టుకున్నారని వారిని అభినందించారు. ఉమ్మడి రాష్ట్రంలో నకిలీ మద్యం విక్రయాలు ఎక్కువగా జరిగేయని, తెలంగాణ ఏర్పాటు తరువాత నకిలీ మద్యం, గంజాయి, మారక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపినట్లు మంత్రి పేర్కొన్నారు. అప్పట్లో నకిలీ మద్యం రెవెన్యూ ప్రైవేటు సంస్థలకు వెళ్లిందన్నారు. నకిలీ మద్యం తయారీదారులు, సరఫరా దారులను ఎవరినీ వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ వ్యవహారంలో ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని, ఫోన్లు చేసినా రికార్డు చేయాలని రాజకీయ నాయకుల ప్రమేయమున్నా తప్పించుకోలేరన్నారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూను నష్ట పరుచడానికే ఇలాంటి యత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలను కూడా అప్రమత్తం చేశామన్నారు. అనంతరం బెల్టు షాపులపై అడిగిన ప్రశ్నకు మంత్రి సరైన సమాధానం ఇవ్వలేదు. రాష్ట్రంలో మద్యపాన నిషేదం లేదని... దేశవ్యాప్తంగా నిషేదం విధిస్తే ముందుగా తెలంగాణలోనే ప్రారంభిస్తామని బెల్టుషాపులపై ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు. మునుగోడు ఎన్నికల్లో ఇదే మద్యం సరఫరా జరిగిందా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ అన్ని వివరాలను సేకరిస్తున్నామని వివరించారు. ఆగస్టు నుంచి ఇప్పటి వరకు విక్రయాలపై వివరాలు సేకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నకిలీ మద్యం, గంజాయి సరఫరా వంటి వాటిపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నిందితుల నుంచి ఒకకారు, నకిలీ లేబుళ్లు, ఆర్ఓ యంత్రాలు, 20 వేల లీటర్ల రెక్టిఫైడ్ స్పిరిట్, 1500 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు డేవిడ్, హనుమంతరావు, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రావు, కల్పన, సత్యనారాయణ, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

నిట్ నం.80 నుండి 85/To/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 15.12.2022

వైఎస్ఆర్ జిల్లాలో ఉపరితల పౌర క్రింద నేల అన్వేషణ సంబంధిత పనుల నిర్వహణ మరియు 6నం. DPRO తయారీ నిమిత్తం ఇ-ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ : 6 పనులకు రూ.13.61 లక్షలు. టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్ ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నుండి 19.12.2022 నుండి 31.12.2022 మ.3గం. వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) పులివెందుల.

DIPR.No. 7143/CL/Advt/1/1/2022-23 తేదీ: 20.12.2022

# వాణిజ్యం

## వాహన పరిశ్రమ వృద్ధి కష్టమే: మారుతీ చైర్మన్

**ముంబై, డిసెంబరు 20:** భారత వాహన పరిశ్రమలో కీలక విభాగం అయిన చిన్న కార్లపై నియంత్రణా భారం అధికంగా ఉందని మారుతీ సుజుకి ఇండియా చైర్మన్ ఆర్‌సి భార్గవ తెలిపారు. అలాగే అన్ని విభాగాల వాహనాలపై ఏకరీతి పన్ను వ్యవస్థ ఉందని తెలిపారు. దీనివల్ల వాహన రంగ వృద్ధికి మేలు జరగదని పేర్కొన్నారు. చిన్న కార్ల కొనుగోళ్లు పూర్వస్థాయిలో జరగడం లేదన్నారు. ఇది వాహన పరిశ్రమతో పాటు దేశానికీ మంచిది కాదని ఓ కార్యక్రమంలో అన్నారు. భారత తయారీ రంగం వేగంగా వృద్ధి చెందితేనే దేశ ఆర్థిక వృద్ధి రేటు పరుగులు పెడుతుందని భార్గవ అన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆదిశగా చర్యలు చేపడుతున్నప్పటికీ, అంతగా ఫలితాలు రావడం లేదన్నారు. క్షేత్రస్థాయి అమలులో లోపాలే దీనికి కారణమన్నారు. వాహన పరిశ్రమలో ఆరోగ్యకరమైన వృద్ధి నమోదు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్ల కొనుగోలులో కొత్త కస్టమర్ల సంఖ్య పెరిగితేనే అది సాధ్యమవుతుందన్నారు. ఫలితంగా మొత్తం కార్లు వినియోగించే వారి సంఖ్య పెరిగి మొత్తం పరిశ్రమకు ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రస్తుతం పెద్ద కార్ల విభాగాల్లో మాత్రమే వృద్ధి కనిపిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని విభాగాల్లో ఏకరీతి పన్ను వ్యవస్థ ఉండడం సరికాదన్నారు. ప్రస్తుతం ఆటోమొబైల్స్‌పై 28శాతం జిఎస్‌టితో పాటు వాహన రకాన్ని బట్టి ఒక శాతం నుంచి 22 శాతం వరకు అదనపు సెస్సు విధిస్తున్నారు. పూర్తిగా తయారుచేసిన యూనిట్లుగా దిగుమతి చేసుకున్న కార్లపై ఇంజిన్ పరిమాణం, ధర, బీమా, రవాణ అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని 60శాతం నుంచి 100 శాతం మధ్య కస్టమ్స్ సుంకాన్ని విధిస్తున్నారు. విద్యుత్ వాహనాల విషయానికి వస్తే, చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని రకాల కార్లపై 5శాతం జిఎస్‌టి విధిస్తున్నారని భార్గవ గుర్తుచేశారు. దీంతో ఇక్కడ కూడా ఏకరీతి పన్ను వ్యవస్థ అమలవుతోందన్నారు. ఆటో రంగంపై ఇలా భారీ పన్నుల వల్లే పరిశ్రమ వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, డిసెంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు మధ్యాహ్నానికి ఇంట్రాడే కనిష్టాలకు చేరుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీగా పెరిగాయి. అయితే లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. ఒకదశలో సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు లాభపడింది. చివరికి 103.90 పయింట్లు నష్టపోయి 61,702.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 35.15 పాయింట్లు నష్టపోయి 18,385.30 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.82.77 వద్ద నిలిచింది. టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకి, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. ఎల్ఐసి షేరు ఇంట్రాడేలో మూడు శాతానికిపైగా పెరిగి రూ.754.40 వద్ద ఆరు నెలల గరిష్టానికి చేరింది. ప్రమోటర్లు డిసెంబరు 20న బ్లాక్ డీల్స్ ద్వారా రూ.800 కోట్ల విలువైన షేర్లను విక్రయించే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో డాలర్ ఇండియా షేరు 1.71 శాతం క్షీణించి రూ.578.85 వద్ద నిలిచింది.

## హెచ్‌డిఎఫ్‌సి వడ్డీరేట్లు పెంపు




**ముంబై, డిసెంబరు 20:** హెచ్‌డిఎఫ్‌సి తన ఆర్‌పిఎల్ఆర్ (రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేట్)ను 35 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. దీంతో కనీస రేటు 8.65 శాతానికి చేరింది. సవరించిన రేటు ఈ నెల 20 అంటే మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. గృహరుణాలపై 8.65 శాతం వడ్డీ ఉంటుందని, అయితే ఇది 800, ఆపైన క్రెడిట్ స్కోరు ఉన్న వారికి మాత్రమే నని తెలిపింది. ఇది పరిశ్రమలోనే అతి తక్కువ రేటు అని వివరించింది. ప్రస్తుతం 740 పైన క్రెడిట్ స్కోరు ఉన్న వారికి 8.75 శాతం వడ్డీకి ఎస్‌బిఐ గృహ రుణాలిస్తోంది. ఈ ఆఫర్ 2023 జనవరి 31 వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. మామూలుగా అయితే 800 క్రెడిట్ స్కోరు పైన ఉన్నవారికి ఎస్‌బిఐ గృహ రుణ వడ్డీ 8.9శాతంగా ఉంటుంది. ఇదేవిధంగా ఐసిఐసిఐ బ్యాంకు కూడా పండుగ ఆఫర్ కింద 750పైన స్కోరు ఉన్నవారికి 8.75 శాతానికే రుణాలిస్తోంది. ఈ ప్రత్యేక రేటు డిసెంబరు 31 వరకు మాత్రమే. బ్యాంకు సాధారణ రేటు 8.95శాతం నుంచి ప్రారంభమవుతుంది.

## అంబానీ, అదానీలతో పోటీకి విప్రో సై

**ముంబై, డిసెంబరు 20:** దేశంలోని అన్ని ప్రముఖ బిజినెస్ గ్రూప్స్ తమ వ్యాపారాల విస్తరణలో భాగంగా అనేక రంగాల్లోకి ప్రవేశించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ క్రమంలోనే దేశంలోని 4వ అతిపెద్ద ఐటి సేవల సంస్థ విప్రో గ్రూప్‌కు అనుబంధంగా ఉన్న విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్, ఆహార ఉత్పత్తుల రంగంలో తన వ్యాపారాన్ని విస్తరించేందుకు కేరళకు చెందిన ప్రఖ్యాత నిరాపారాను కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. కొన్ని నెలల కిందట దేశీయ ఆహార ఉత్పత్తుల మార్కెట్లోకి ప్రవేశించే ప్రణాళికను ప్రకటించింది. దీని కింద స్నాక్స్, సుగంధ ద్రవ్యాలు, సిద్ధంగా ఉన్న ఆహార ఉత్పత్తులను విక్రయించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ వ్యాపారాన్ని విస్తరించడానికి కేరళ ప్రసిద్ధ నిరపారా కంపెనీని సొంతం చేసుకుంటోంది. దీనికి సంబంధించిన డీల్‌పై ఇప్పటికే సంతకాలు జరిగాయి. కంపెనీకి కుక్ విభాగంలో స్థిరమైన స్థానం ఉందని నిరపారా వెల్లడించింది. కేరళ కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న నిరపారాకు తన వ్యాపారంలో 63శాతం కేరళ నుంచి వస్తుండగా, 8శాతం భారతదేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన వ్యాపారంలో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి 29శాతాన్ని సంపాదిస్తోంది. గల్ఫ్ దేశాల నుంచి నిరపారా తన వ్యాపారాన్ని ఎక్కువగా పొందుతోందని విప్రో ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ అగర్వాల్ వెల్లడించారు. 1976లో ప్రారంభించబడిన నిరపారా మసాలా దినుసులతో పాటు రెడీమేడ్ పుడ్డింగ్ పౌడర్‌కు ప్రసిద్ధి చెందింది. కేరళ ప్రజలు రోజూ ఉపయోగించే ఉత్పత్తులను నిరపారా ఇంట్లోనే తయారు చేసి విక్రయిస్తోంది. నిరపారా బ్రాండ్ మసాలా దినుసులు, అప్పం, ఇడియప్పం, దోస, ఇడ్లీ మొదలైన వాటికి సంబంధించిన రైస్ పౌడర్లు కీలక ఉత్పత్తులుగా ఉన్నాయి. ఎఫ్ఎంసిజి రంగంలో రిలయన్స్ ఇండిపెండెన్స్ పేరుతో పోటీకి సిద్ధం అవుతుండగా, అదానీ విల్మర్ పేరుతో అదానీ గ్రూప్ కూడా భారత వ్యాపారంలో ఉంది. అయితే ఇప్పటికే అనేక ఉత్పత్తులతో ప్రజలకు చేరువైన విప్రో కన్జూమర్ దానిని మరింతగా విస్తరించేందుకే చర్యలు చేపట్టింది. నిషా అంబానీ రాకలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ వ్యాపారం శరవేగంగా వృద్ధి చెందుతోన్న సంగతి విదితమే. దేశంలో ఎఫ్ఎంసిజి రంగం చాలా పెద్దది మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను కవర్‌చేస్తున్నందన చాలా కంపెనీలు ఈ రంగంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాయి.




## మస్క్‌ని వెనక్కి నెట్టిన అదానీ

**ముంబై, డిసెంబరు 20:** గౌతమ్ అదానీ ప్రపంచ సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ కంటే వెనుకబడి ఉండవచ్చు, కానీ గత యేడాది కాలంలో అదానీ కొన్ని విషయాల్లో మాత్రం ట్విట్టర్ సిఇఒను ఓడించి కొత్త స్థానాన్ని సాధించాడు. దీనికి ప్రధాన కారనం 2022లో ఎలాన్ మస్క్ సంపద భారీగా క్షీణించడమే. కేవలం ఒక్క యేడాదిలో ఎలాన్ మస్క్ 114 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయాడు. ఇదే సమయంలో భారత పారిశ్రామికవేత్త అదానీ సంపద మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. 2022 బాగా కలిసొచ్చింది కేవలం గౌతమ్ అదానీకి అనటం అతిశయోక్తి కాదు. ఎందుకంటే ఈ కాలంలో ఆయన ప్రపంచ కుబేరుల్లో 3వ స్థానాన్ని అధిరోహించారు. ఆసియా నుంచి ఈ ఘనతను సాధించిన తొలి వ్యాపారవేత్తగా కూడా ఈయనే నిలిచారు. అనేక కంపెనీలను కొనుగోలు చేయడంతో పాటు తన సంపదను 49 బిలియన్ డాలర్లకుపైగా పెంచుకు న్నారు. గౌతమ్ అదానీ 2022లో అత్యధికంగా సంపాదిస్తున్నవారి జాబితాలో నంబర్-1గా నిలిచారు. ఇదే సమయంలో ఎలాన్ మస్క్ మాత్రం ఈ జాబితాలో అట్టడుగు స్థానానికి చేరుకున్నారు. ట్విట్టర్ కొనుగోలు నిర్ణయంతో ఎలాన్ మస్క్ సంపద కరిగిపోయింది. పైగా సమయానికి ట్విట్టర్ డీల్‌ముగించడం కోసం తప్పని పరిస్థితుల్లో ఆయన తన టెస్లా వాటాలను కూడా అమ్ముకోవాల్సి వచ్చింది. అలా ట్విట్టర్ కంపెనీని సొంతం చేసుకున్నప్పటి నుంచి ఆయన సంపదలో క్షీణత కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో 40 బిలియన్ డాలర్ల విలువైన టెస్లాషేర్లను ఈయేడాది విక్రయించారు. సంపద క్షీణత తర్వాత ఆయన ఆస్తి విలువ ప్రస్తుతం 156 బిలియన్ డాలర్లుగా ఉందని తెలుస్తోంది. 2022లో మస్క్ సంపాదన అత్యల్పంగా నమోదైంది. గుజరాత్, అహ్మదాబాద్ వ్యాపారవేత్త అయిన అదానీ 60యేళ్ల వయస్సులో అలుపెరుగని బాటసారిగా మారారు. ప్రపంచ కుబేరుల్లో మూడోస్థానంలో నిలిచిన గౌతమ్ అదానీ సంపద 125 బిలియన్ డాలర్లుగా ఉంది.



## యుపిఐ లావాదేవీలకూ బీమా

**ముంబై, డిసెంబరు 20:** యుపిఐ లావాదేవీలకూ బీమా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీనికోసం హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేటిఎం మొబైల్ అప్లికేషన్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ వెల్లడించింది. మోసపూరిత లావాదేవీ జరిగినప్పుడు రూ.10వేల వరకు బీమా రక్షణ లభిస్తుందని పేర్కొంది. దీని కోసం యేడాదికి రూ.30 ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుంది. త్వరలోనే యేడాదికి రూ.లక్ష వరకు లావాదేవీలనూ దీని పరిధిలోకి తీసుకురాబోతున్నట్లు పేర్కొంది. పేటిఎం యాప్‌లో పేమెంట్ ప్రొటెక్ట్‌ను ఎంచుకుని పేరు, మొబైల్ నంబర్ నమోదు చేసి, ప్రీమియం చెల్లించడం ద్వారా ఈ పాలసీని ఎంచుకోవచ్చని వెల్లడించింది. యుపిఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై నమ్మకం పెంచడంతో పాటు, సైబర్ నేరాల వల్ల వినియోగదారులు ఆర్థికంగా నష్టపోకుండా చూసేందుకు ఈ బీమా తోడ్పడతుందని పేటిఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భవేశ్‌గుప్తా తెలిపారు. యుపిఐ, వ్యాలెట్ ద్వారా జరిగిన డిజిటల్ ఆర్థిక లావాదేవీలను హామీ ఇచ్చిన మేరకు కవర్‌చేస్తుంది. ఏదైనా యుపిఐ మోసపూరిత లావాదేవీలను ఈ పాలసీ కవర్ చేస్తుంది. మొబైల్ వ్యాలెట్ నుంచి అనధికారిక చోరీ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఫిషింగ్, ఇ-మెయిల్ స్పూఫింగ్ ద్వారా వచ్చే నష్టాలను బీమా మొత్తం వరకు కవర్ చేస్తుంది. మోసపూరిత లావాదేవీల కారణంగా ఇఎంఐ చెల్లింపులు మిస్ అయినా, కనీస బ్యాలెన్స్ నిర్వహించకపోయినా బ్యాంకులు విధించే ఛార్జీలను హామీ ఇచ్చిన మొత్తం వరకు కవలర్ చేస్తుంది. కార్డు, మొబైల్, ల్యాప్‌టాప్, ఇతర డివైజులు దొంగిలించడం కారణంగా జరిగిన మోసాలను పాలసీ కవర్ చేయదు. పరిమితం చేసిన వెబ్‌సైట్‌లు, గ్యాంబ్లింగ్, ప్రొఫెషనల్, బిజినెస్ కార్యకలాపాల వల్ల జరిగిన మోసాలు, క్రిప్టో కరెన్సీ నష్టాలను కవర్ చేయదు.







## రంజీల్లోను రాణిస్తున్న సూర్యభాయ్!

### 80 బంతుల్లోనే 90 పరుగులు

**న్యూఢిల్లీ:** టీమిండియా 360 డిగ్రీస్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ తన ఆటతీరుతో మరోసారి టాప్‌ట్రెండింగ్ అయ్యాడు. టెస్టుమ్యాచ్‌లో ఆడేందుకు బిసిసిఐకి దరఖాస్తుచేసిన ఎస్కేవై కీలక ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. హైదరాబాద్‌తోజరుగుతున్న రంజీమ్యాచ్‌లో కేవలం 80 బంతుల్లోనే 90 పరుగులుచేసాడు. వీటిలో 15ఫోర్లు ఒకసిక్స్ ఉన్నాయి. తన ట్రేడ్‌మార్క్ షాట్లతో మైదానం నలువైపులా బంతిని తరలించి అలరించాడు. ఒక ఓవర్‌లో వరుసగా నాలుగుఫోర్లు బాది ఔరా అనిపించాడు. మూడేళ్ల తర్వాత టెస్టుమ్యాచ్ ఫార్మాట్ ఆడుతున్న సూర్య ఆడిన తొలి మ్యాచ్‌లోనే అద్భుతంగా రాణించి పునరాగమనం ఘనంగా చాటిచెప్పాడు. అజింక్య రహానె సారథ్యంలోని ముంబై జట్టు ప్రస్తుతం హైదరాబాద్‌తో రంజీట్రోఫీ మ్యాచ్ ఆడుతోంది. టాస్ ఓడి తొలుత ముంబై జట్టు బ్యాటింగ్‌చేసింది. జట్టు ఆటగాడు ఎస్కేవై 112.50 స్ట్రైక్‌రేట్‌తో కేవలం 80 బంతుల్లో 90 పరుగులతో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. సూర్యకుమార్ ఇన్నింగ్స్ చూస్తుంటే రెడ్‌బాల్‌కాదు వైట్‌బాల్‌క్రికెట్ ఆడుతున్నాడేమో అనిపించింది. ధాటిగా ఆడిన సూర్య సెంచరీ మాత్రం పూర్తిచేయలేకపోయాడు. 90 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద శశాంక్ మల్హోత్రా ఆడిని ఔట్‌చేసాడు. సూర్య ఔట్ అయ్యే సమయానికి ముంబై జట్టు రెండు వికెట్ల నష్టానికి 176 పరుగులుచేసింది. సూర్య ఇన్నింగ్స్‌పై సోషల్‌మీడియాలోప్రశంసల జల్లు కురుస్తోంది.

## సొంతగడ్డపై పాక్‌కు ఘోర పరాభవం

### సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లండ్







**కరాచి:** సొంతగడ్డపై పాకిస్థాన్‌కు ఊహించని పరాభవం ఎదురైంది. కరాచీ టెస్టులోనూ ఓడిన పాకిస్థాన్ 0:3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఇంగ్లండ్ జట్టు క్లీన్ స్వీప్‌చేసింది. స్వదేశంలో పాక్‌జట్టు టెస్టుల్లో వైట్‌వాష్‌కు గురవడం చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్మం. ఈసిరీస్‌లో అన్ని విభాగాల్లోను విఫలమైన పాకిస్థాన్ దారుణ ఓటమిని మూటగట్టుకుంది. ఇంగ్లండ్ బేజ్ బాల్ దెబ్బకు పాక్ చిత్తుగా ఓడిపోయింది. కరాచి టెస్టులో 112/2తో నాలుగోరోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ ముంగిట 55 పరుగుల టార్గెట్ ఉంటే 11.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఆజట్టు 8 వికెట్లతేడాతో గెలిచింది. పాక్‌పై తొలిసారిగా టెస్టుసిరీస్‌ను 3:0తేడాతో క్లీన్‌స్వీప్‌చేసింది. బెన్‌స్టోక్స్ కెప్టెన్సీలో బేజ్‌బాల్ అప్రోచ్‌తో దూకుడైన క్రికెట్ ఆడుతున్న ఇంగ్లండ్ గత 10 టెస్టుల్లో తొమ్మిది మ్యాచ్‌లు గెలిచి ఒక్క టెస్టులోనే ఓడటం గమనార్హం. 17 ఏళ్ల తర్వాత టెస్ట్ సిరీస్ ఆడేందుకు పాక్ గడ్డపై అడుగు పెట్టిన ఇంగ్లండ్ రావల్పిండి వేదికగా జరిగిన తొలిటెస్టులో 74 పరుగుల తేడాతో గెలిచింది. చివరిరోజు మరికాసేపట్లో ముగుస్తుందనగా చివరి వికెట్‌తీసిన ఇంగ్లండ్ బైలర్లు ఫ్లాట్ పిచ్‌పై జట్టును గెలిపించారుజ. ఇక ముల్తాన్ వేదికగా జరిగిన రెండోటెస్టును డ్రాగా ముగించేందుకు పాక్ పోరాడినా ఫలితం లేకపోయింది. చివరి సెషన్‌లో పాకిస్థాన్ వికెట్లుకోల్పోయి 27 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌కు వదిలేసింది. దీనితో మరో టెస్టు ఉండగానే సిరీస్ ఇంగ్లండ్ పరం అయింది. రెండుటెస్టుల విజయం ఊపుతో ఉన్న ఇంగ్లండ్ కరాచీ టెస్టులోనూ సత్తాచాటింది. తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 304 పరుగులకు ఆలౌట్ కాగా హ్యారీబ్రూక్‌సెంచరీతో ఇంగ్లండ్ 354 పరుగులుచేసింది. రెండో ఇన్నింగ్స్‌లో అరంగేట్ర స్పిన్నర్ రెహాన్ అహ్మద్ ఐదు వికెట్లు, జాక్‌లీచ్ మూడు వికెట్లతో సత్తా చాటడంతో పాక్ 216 పరుగులకే పరిమితం అయింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కారణంగా 166 పరుగుల విజయయలక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ మూడోరోజు ఆటముగిసేసమయానికి 17 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 112 పరుగులుచేసింది. నాలుగోరోజు ఉదయం 11.1 ఓవర్లు ఆడిన ఇంగ్లండ్ లక్ష్యం సాధించింది. బెన్‌డకెట్ 78 బంతుల్లో 82 పరుగులుచేస్తే బెన్‌స్టోక్స్ 43 బంతుల్లో 35పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.




## సన్‌రైజర్స్ జట్టులోకి మయాంక్ అగర్వాల్

**ముంబయి:** ఐపిఎల్ 2023 వేలానికి సమయం వచ్చేకొద్దీ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపిస్తున్న ఆటగాళ్ల జాబితా పెరుగుతోంది. మయాంక్ అగర్వాల్‌ను ఆరెంజ్ ఆర్మీ వేలంలో దక్కించుకుంటుందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు. మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రాసైతం ఇదే తరహా అభిప్రాయం వ్యక్తంచేసాడు. సన్‌రైజర్స్ మయాంక్ అగర్వాల్‌ను ఎంపికచేస్తుంది. జట్టుకు దూకుడు చూపించే ఓపెనర్ అవసరం. చాలా ఏళ్లపాటు జట్టును ముందుకు నడిపిన కేన్ విలియమ్సన్‌కూడా ఇపుడు సన్‌రైజర్స్‌లో లేడు. మయాంక్‌అగర్వాల్‌కు కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. స్వేచ్ఛగా షాట్లు ఆడతాడు. స్వార్థంలేకుండా ఆడతాడు. మయాంక్‌ను కెప్టెన్‌గా నియమించే యోచనలో ఆరెంజ్ మేనేజ్‌మెంట్ ఉండొచ్చని ఇర్ఫాన్ అన్నాడు. ఐపిఎల్‌సీజన్‌కోసం మయాంక్‌స్థానంలో శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌గా నియమించిన పంజాబ్‌కింగ్స్ మయాంక్ అగర్వాల్‌ను వేలానికి వదిలేసింది. గతంలో ఆర్సీబి, ఢిల్లీ కేపిటల్స్, రైజింగ్‌పూణె, సూపర్‌జెయింట్స్ తరపున ఆడాడు. ఈ వేలంలో తొలిసెట్‌లో మయాంక్‌పేరు కనిపిస్తోంది. సన్‌రైజర్స్ జట్టులోప్రస్తుతం అబ్దుల్ సమద్, ఐడెన్‌మార్‌క్రమ్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌ఫిలిప్స్ వంటి బ్యాటర్లున్నారు. అభిషేక్‌శర్మ, వాషింగ్టన్ సుందర్ పరంగా స్పిన్ ఆల్‌రౌండర్లుఉన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No.38,39 Industrial Estate, Ramanjaneyapuram, Kadapa,YSR Dist.516004. Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 64846/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.